కలరు కుంకము

సరస్వతి:—లక్ష్మిగారూ! ఎప్పుడు లేని కళ నేడు మీముఖంలో కనిపిస్తున్నదే! ఏమిటక్కా అది.

లక్ష్మమ్మ:—బావన్నా! ఏమంటారా! మొన్న మా యింటాయన చెన్నపట్నం వెళ్లారుగదా! అప్పుడు టి. నరసస్వామిశెట్టిగారికొట్లో కలర్‌కుంకుమ కొనితెచ్చారు. అది పెట్టుకొన్నాను. అంతే అగా!

సరస్వతి:—ఆ అడ్రసు నాకుగూడ చెప్పుడు తెప్పించుకుంటాను.

లక్ష్మమ్మ:—టి. గురుస్వామిశెట్టిగారు

144, ఆదియప్పనాయకన్ వీధి, జి. టి. మద్రాసు.

Reg. No. 1118. విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

కమర్షియల్

Founder : K, NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. SATURDAY, 5-2-1944 No. 258

బాపాలాల్ అండ్ కో.,

వజ్రములు, ఆభరణములు, బంగారు, వెండి సామానులకు నమ్మకమైన స్థలము.

రామకోటి బిల్డింగ్సు, రత్నబజార్, పి. టి. మద్రాసు.

యుద్ధగతి చర్చ

'శుభముహూర్తం'కోసం చర్చిల్ వేచివున్నాడు

లండన్, ఫిబ్రవరి 3:—

'అంతర్జాతీయంగా శుభముహూర్తం' కనిపెట్టి చర్చిల్ యుద్ధగతి చర్చను ఆరంభించగలడని నేడు ఈడెన్ కామన్స్ సభలో ప్రకటించెను. ఫలానా తేదీన చర్చ జరుగుతుందని ఖండితంగా తాను చెప్పలేదనెను.

గత పర్యాయం ఈ చర్చ జరిగి చాలా కాలం అయినది.

యుక్రేన్‌లో ప్రచండయుద్ధం

రష్యా సేనలు ఎస్టోనియా ప్రవేశించినవి

లూగావద్ద జర్మనుసేనకు దిగ్బంధన మేర్పడింది

లండను, ఫిబ్రవరి 3: రష్యనుసేనలు నార్వానదీ తీరమునకు చేరెనని నేటిసాయంకాలం మాస్కో రేడియో ప్రకటించెను. ఇప్పుడు పోరాటం ఎస్టోనియాలోనే జరుగుచున్నదని రష్యా ప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించెను. ఎస్టోనియా రాజ్య తూర్పు సరిహద్దుపెంట నార్వా నది ప్రవహించుచున్నది. ఎస్టోనియా రాజ్యంలో చేరియున్న నాలుగు పట్టణములను రష్యను సేనలు ఆక్రమించెను.

రష్యనుసేనలు ఎస్టోనియా రాజ్యంలో ప్రవేశించినవి. ఇప్పుడు పోరాటం ఎస్టోనియాలోనే జరుగుచున్నదని రష్యాప్రభుత్వం అధికారరీత్యా ప్రకటించెను. ఎస్టోనియా రాజ్య తూర్పు సరిహద్దు వెంట నార్వానది ప్రవహించుచున్నది. ఎస్టోనియా రాజ్యంలో చేరియున్న నాలుగు పట్టణములను రష్యనుసేనలు ఆక్రమించెను.

నేడు రష్యనుసేనలు నార్వాపురద్వారముల వద్దకు చేరియున్నవి. ఫిన్లాండు సముద్రములోనికి నార్వానది ప్రవహించుచున్నది. నార్వానదీ ముఖద్వారమువరకు ఆ సముద్రతీరమును రష్యనులు ఆక్రమించారు. అందువల్ల బాల్టిక్కు సముద్రములోని రష్యను యుద్ధనౌకాదళము ఎక్కువ ధైర్యముగా అచటి సముద్రమార్గములను అరికట్టి, జర్మనీకిన్నీ ఫిన్లాండుకున్నూ మధ్య రాకపోకలు లేకుండా నిరోధించుట కవకాశము ఏర్పడింది.

ఫిన్లాండుకు చెందిన (1) లావాన్సారీ (2) సైయార్ట్రారీ అను లంకలను రష్యనులు ఆక్రమించుటకు సిద్ధంగా ఉన్నారు. ఆ లంకలను ఆక్రమిస్తే లెనిన్గ్రాడుకు ఉత్తరంగా ఉన్న ఫిన్లాండుసేనలకు జర్మనీనుంచి యుద్ధసామగ్రుల సప్లయిలు లభింపజాలవు.

పీపసు సరస్సుకు ఇత్మెను సరస్సుకు మధ్యనున్న జర్మనుసేన చిక్కులపాలైయున్నది. జర్మనులు పడమరగా పారిపోవుటకు వీలులేకుండా ఉన్నటువంటి నార్వా ప్రాంతమార్గము రష్యనుసేనలచే బంధింపబడెను. స్కోవులూగావద్దనుజర్మనులకునిగ్బంధన మేర్పడినది

ఉక్రెయిన్‌రాజ్య సరిహద్దుల వైపుగా నోవో సోకోలింకనుంచి పడమరగా పోవు

2 వ పేజీ చూడుడు

ప్రత్యేకసంధికి ఫిన్లాండు మొగ్గదా?

అధ్యక్షుని ప్రసంగ తాత్పర్యం

లండను, ఫిబ్రవరి 3:—

ప్రత్యేకసంధి ఫలితములను ఇదివర కొకసారి ఫిన్లాండు అనుభవించిందనీ, తమ స్థితి నంతను తామే ఫిన్లాండుప్రజలు నిర్ణయించుకో గలరనీ, ఫిన్లాండు స్వాతంత్ర్యం కోసం ప్రభుత్వం బద్ధకంకణమై వున్నదనీ ఫిన్లాండు అధ్యక్షుడు రైటి నేడు జేశీయ శాసనసభలో ప్రసంగించెను.

ప్రస్తుతం దేశపరిస్థితి విషమంగా వున్నదనీ, నిశ్చలులై దేశీయులు సాయుధులై పోరాడక తప్పదనీ ఆయన హెచ్చరించెను.

కామనువెల్త్‌నుండి విడిపోవ ఇండియాకధికారం

హాలిఫాక్స్ కొత్త సూత్రాన్ని ప్రకటింపలేదు

కామన్స్‌సభలో చర్చిల్ ప్రకటన

లండను, ఫిబ్రవరి 3:—

యుద్ధానంతరం ఇండియా కోరుకుంటే అది బ్రిటిష్‌కామన్వెల్తులోనుంచి విడిపోవచ్చునని హాలిఫాక్స్‌ప్రభువు వాషింగ్‌టన్ నగరంలో చేసినప్రసంగంలో చెప్పిన సంగతి బ్రిటిషుప్రభుత్వానికి సంబంధించినంతవరకు కొత్తవిషయం కాదని చర్చిల్ ప్రధాని నేడు కామన్సుసభలో ప్రకటించెను.

"ఇండియా విడిపోవచ్చునని ఇదివరకే రూఢిగా తెలియజేసినారా? ఎవరండీ ఆ విధంగా ప్రకటించింది?" అని సర్ ఆర్చిబాల్డ్ సింక్లేర్ ప్రశ్నించెను.

ఆ విషయమైన ప్రకటనలన్నీ ఈ వరకే పార్లమెంటులో ప్రకటితమయ్యెనని చర్చిల్ సమాధానమిచ్చెను.

"వాషింగ్‌టన్‌లోని మన రాయబారి ప్రధానమంత్రి మాన్సన్ భవనంలో గావించిన ఉపన్యాసంలోని అంశములనే పునశ్చరణ చేసినమాట వాస్తవంకాదా?" అని గ్రెగ్ వెల్ అడిగెను.

"హాలిఫాక్సుప్రభువు ప్రసంగపు పూర్తి పాఠాన్ని నేనింకా చదవలేదు. అందుచేత దానిపై చర్చ ఇంతటితో ఆగితే మంచిది" అని చర్చిల్ బదులుచెప్పెను.

విల్‌హెల్ముహేవెన్‌పై విమానదాడి

లండను, ఫిబ్రవరి 3:—

అమెరికావిమానాలు ఎక్కువసంఖ్యగా వెళ్లి, విల్‌హెల్ముహేవెన్, యందలి లక్ష్యాలను బాంబుచేసెను. మొత్తంమీద 1100 బాంబర్లు, ఫైటర్లు యీ దాడిలో పాల్గొన్నవి.

జపానుతో యుద్ధానికి వేరేసైన్యసమీకరణ లేదు

బ్రిటిషు మంత్రి ప్రకటన

లండను, ఫిబ్రవరి 3:—

ఇప్పుడు జరిగేది ఏకప్రపంచ యుద్ధమనీ, యూరప్‌యుద్ధం కాగానే, జపానుతో యుద్ధానికి వేరుగా వలంటీర్లను సైన్యానికి ఆహ్వానించరనీ, జపానుతో యుద్ధం ముగిసే వరకు కూడా ఇప్పటి సైనికులే పోరాడవలసి వుంటుందని బ్రిటిషు కార్మికమంత్రి నేడు కామన్సులో ప్రసంగించెను.

కొలంబోలో తప్పుడు హెచ్చరిక

కొలంబో, ఫిబ్రవరి 3:—

నిన్నరాత్రి కొలంబోలో కొద్దిసేపు విమానదాడి హెచ్చరిక జరిగెను. ఈ హెచ్చరిక యేదో భ్రమవల్ల జరిగినదనిన్నీ శత్రు విమానాలేవీ సింహళమునకు ఎక్కడా నిజముగా సమీపించలేదనిన్నీ అధికార ప్రకటన వివరిస్తున్నది.

కాసినోవీధుల్లో పోరాటం

రోమ్‌నగరానికి ప్రమాదం హెచ్చింది!

జపానురాయబారి కార్యాలయంమార్పు

బాస్లీ, ఫిబ్రవరి 3: కాసినోపట్టణమును ఉత్తరదిశను, తూర్పుదిశను కూడా అమెరికన్ సేన ఆవరించి ముట్టడించినది. రెండోవైపునుండి అమెరికన్ సేనలు ఫిరంగులను కాల్చుచున్నవి. జర్మను లింకనూ మొండిగా పోరాడుచున్నారు. కాసినోనగరంలోనికి అమెరికను టాంకు దళాలు చొరబడి నగరవీధులలో పోరాటమును జరుపుచున్నవి. నేడు అర్ధరాత్రియగునరికి కాసినో అమెరికన్‌లవశం కాగలదనుకొనుచున్నారు.

కాసినోకు దక్షిణంగాఉన్న రాసిడో నదివద్ద జర్మనులు మందుగనులనునాటి బందోబస్తు చేసికొనిరి. కాని అచటినుండి లేచిపోవలసిన స్థితిలో ఉన్నారు.

కాసినోకు వాయవ్యంగా 3 మైళ్లలో నున్న మాంటికాసిలోను అను పర్వతమును కాసినోకు చేరువగానున్న మాంటెమెజోలా అను పర్వతమును అమెరికనుసేన ఆక్రమించెను. కాసినోకు పడమరగా 4 మైళ్ల దూరంలో పీడ్మాంటి అను ప్రదేశం కలదు. కాసినోకు ఉత్తరంగాఉన్న అమెరికనుసేన పీడ్మాంటివైపుగా పోవుచున్నది.

కాసినోకు వెనుకవైపున మాంటు కైరో అను ప్రదేశం కలదు. అచటకు జర్మనుసేన వెనుకంజ వేయుచున్నది. కాని, మాంటు కైరోమీదకూడా అమెరికనులు ఫిరంగులు కాల్చుచున్నారు. ఒక గంటసేపు కాసినో వీధులలో పోరాటం జరిగినపిమ్మట, అమెరికనుసేన తిరిగి వెనుకకు మరలిపోయెను. జర్మనులను చాలామందిని యుద్ధ ఖైదీలుగా పట్టుకొనిపోయిరి. అమెరికనుసేన కాసినోలో ప్రవేశించినప్పుడు జర్మను లింకా నిద్రపోతూనే ఉన్నారు. కాసినోనగరపు ఉత్తర దిశను ఉన్న అమెరికనుసేన కాసినోకు ఒక మైలు దూరంలో ఉన్నది. కాసినోకు దక్షిణంగా రాపిడో నదీతీరమువద్దనున్న జర్మను సేన అచటినుండి వెనుకకు పోవుచున్న సూచనలు కన్పించుచున్నవి.

రోమునగరంమీదకు నెట్టూనో ఆంజియా వద్దనుండి సాగింపబడుచున్న దండయాత్రలో అమెరికను సేన యిప్పుడు (1) కాంపోలియోనో (2) సిస్టెర్నా అను రెండు పట్టణములలో పోరాడుచున్నది. ఇటలీలో యిప్పుడు కాసినో నగరమందు జరిగే పోరాటం గాక వైపెప్పిన 2 పట్నాలలోను కూడా పోరాటం జరుగుచున్నది. మొత్తం 3 పట్నాలలో యుద్ధం సాగుతోంది.

నెట్టూనోసముద్రతీరమందు దిగిన అమెరికనుసేన తీవ్రంగా విజృంభించుచున్నదని రోమురేడియో ప్రకటించెను. ఆప్రియాకున్నూ సిస్టెర్నియాకున్నూ బ్రిటిషు అమెరికనుసేనలు ఎక్కువగా దగ్గరచున్నవి.

రోమునగర సమీపంలో వాటికాను అనేచోట రోమను కాథలిక్కు క్రయిస్తవుల జగద్గురువను పోపుయొక్క నివాసము కలదు. వాటికానులోని జపానురాయబారి రోమునగరంలోనే ఉంటున్నాడు. కాని, రోమునగరానికి రాబోయే పరిస్థితులను గమనించి ఆ జపానురాయబారి తనమకుటమును రోమునగరంలోనుంచి ఎత్తివేసి వాటికానుకు నిష్క్రమించెను. అని ఇటలీ సరిహద్దులలోని చియానోపట్టణమునుండి జర్మనీలోని నేపసలు జీటంగు అను పత్రికకు బియాసో లోని విలేఖరి వ్రాసెను.



జపాన్‌దీవులపై యుద్ధం

మార్షల్ దీవుల ఆక్రమణ వల్ల త్వరలో ప్రారంభించవచ్చు

అమెరికను నౌకాశాఖ సహాయకార్యదర్శి ప్రకటన

పెరల్‌హార్బరు, ఫిబ్రవరి 3:—

అమెరికనుసేనలు మార్షలు ద్వీపసమూహంలోని నామూరు అనేదీవిని ఆక్రమించాయి. సమీపంగా ఉన్నమరికొన్ని దీవులను కూడా అమెరికనులు ఆక్రమించారు. క్వాజాలీనుఅనే దీవిలో జపానువారు తీవ్రంగా ప్రతిఘటించి పోరాడుతున్నారు.

అమెరికా ప్రభుత్వ నౌకాశాఖ సహాయకార్యదర్శియగు రాబర్టు పాటర్సనుగారు పత్రికా ప్రతినిధులతో ఇట్లు చెప్పెను.

ఈరీతిగా మార్షలుదీవులను అమెరికను సేనలు ఆక్రమించుటవల్ల అమెరికాఖండము నుంచి పశ్చిమంగా 2 వేల మైళ్లదూరం పసిఫిక్కు మహాసముద్రంలోకి అమెరికనులు వెళ్లి అచట తమ స్థావరములను బందోబస్తు చేసికొనుచున్నట్లయింది. ఈమార్షలుదీవులలో స్థావరం ఏర్పరచుకొని యిచటినుండి దక్షిణముగా ఫిలిప్పయిను దీవులకు వాయవ్యంగా 3 మైళ్లలో నున్న మాంటికాసిలోను అను పర్వతమును కాసినోకు చేరువగానున్న మాంటెమెజోలా అను పర్వతమును అమెరికనుసేన ఆక్రమించెను. కాసినోకు పడమరగా 4 మైళ్ల దూరంలో పీడ్మాంటి అను ప్రదేశం కలదు. కాసినోకు ఉత్తరంగాఉన్న అమెరికనుసేన పీడ్మాంటివైపుగా పోవుచున్నది.

కాసినోకు వెనుకవైపున మాంటు కైరో అను ప్రదేశం కలదు. అచటకు జర్మనుసేన వెనుకంజ వేయుచున్నది. కాని, మాంటు కైరోమీదకూడా అమెరికనులు ఫిరంగులు కాల్చుచున్నారు. ఒక గంటసేపు కాసినో వీధులలో పోరాటం జరిగినపిమ్మట, అమెరికనుసేన తిరిగి వెనుకకు మరలిపోయెను. జర్మనులను చాలామందిని యుద్ధ ఖైదీలుగా పట్టుకొనిపోయిరి. అమెరికనుసేన కాసినోలో ప్రవేశించినప్పుడు జర్మను లింకా నిద్రపోతూనే ఉన్నారు. కాసినోనగరపు ఉత్తర దిశను ఉన్న అమెరికనుసేన కాసినోకు ఒక మైలు దూరంలో ఉన్నది. కాసినోకు దక్షిణంగా రాపిడో నదీతీరమువద్దనున్న జర్మను సేన అచటినుండి వెనుకకు పోవుచున్న సూచనలు కన్పించుచున్నవి.

రోమునగరంమీదకు నెట్టూనో ఆంజియా వద్దనుండి సాగింపబడుచున్న దండయాత్రలో అమెరికను సేన యిప్పుడు (1) కాంపోలియోనో (2) సిస్టెర్నా అను రెండు పట్టణములలో పోరాడుచున్నది. ఇటలీలో యిప్పుడు కాసినో నగరమందు జరిగే పోరాటం గాక వైపెప్పిన 2 పట్నాలలోను కూడా పోరాటం జరుగుచున్నది. మొత్తం 3 పట్నాలలో యుద్ధం సాగుతోంది.

నెట్టూనోసముద్రతీరమందు దిగిన అమెరికనుసేన తీవ్రంగా విజృంభించుచున్నదని రోమురేడియో ప్రకటించెను. ఆప్రియాకున్నూ సిస్టెర్నియాకున్నూ బ్రిటిషు అమెరికనుసేనలు ఎక్కువగా దగ్గరచున్నవి.

రోమునగర సమీపంలో వాటికాను అనేచోట రోమను కాథలిక్కు క్రయిస్తవుల జగద్గురువను పోపుయొక్క నివాసము కలదు. వాటికానులోని జపానురాయబారి రోమునగరంలోనే ఉంటున్నాడు. కాని, రోమునగరానికి రాబోయే పరిస్థితులను గమనించి ఆ జపానురాయబారి తనమకుటమును రోమునగరంలోనుంచి ఎత్తివేసి వాటికానుకు నిష్క్రమించెను. అని ఇటలీ సరిహద్దులలోని చియానోపట్టణమునుండి జర్మనీలోని నేపసలు జీటంగు అను పత్రికకు బియాసో లోని విలేఖరి వ్రాసెను.

విమానదాడికి టోకియో తయార్!

లండన్, ఫిబ్రవరి 3:—

టోకియోనగరంలోను, దాని పరిసరాలలోను విమానదాడి సంరక్షణలన్నీ పకడ్‌బందీగా జరిగినవని టోకియో మేయర్ ప్రకటించినట్లు జర్మను వార్తాసంస్థ ప్రకటించింది.

ఏకసభలో మిత్రశత్రురాజ్యప్రతినిధులు!

అంతర్జాతీయ కార్మికసభలో ఫిన్లాండ్ స్థానం

కామన్సుసభలో కలకలం: బ్రిటిష్ విదేశాంగమంత్రి ప్రకటన

లండను, ఫిబ్రవరి 3:—

అంతర్జాతీయ కార్మిక సంఘటనా సంస్థ (ఐ.ఎల్.ఒ.) సమావేశంలో ఫిన్లాండు పాల్గొనవేయడం వివాదాంశమైనది.

శత్రుపక్షాన యుద్ధంచేసే దేశాన్ని సభలో పాల్గొనని వ్యవహారం ఒకమిత్రరాజ్యానికి ఆగ్రహాన్ని కలిగించినదటనే అనికామన్సులో ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు ఈడెన్ యిట్లు బదులు చెప్పెను: "తత్సంబంధమైన అవసరమనుచర్యను గుర్తించి ఆలోచిస్తున్నాను. అంతేకన్న ఏ విధంగా చెప్పదలచుకోలేదు. ఫిన్లాండు సంగతి అసాధారణమైన వ్యవహారమే. శత్రుపక్షాన యుద్ధంలో పాల్గొనేదేశములలో ఒక్క ఫిన్లాండుకే ఐ. యల్. ఒ. లో సభ్యత్వం వున్నది. శత్రుపక్షపు రాజ్యంతో కలిసి సభలో మనం మంతనములు సాగించడం కష్టమైన విషయమే, అసాధ్యమైన విషయం కూడా నేమో! ఆ సంగతి నాకు బాగా తెలుసును. కాని ఇందులో సంబంధం కలిగినవారము మన మొక్కరమేకాదు లెండి!"

సైనికుల పత్రిక

గ్రిగ్ మరచిపోయిన మూడు అంశములు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:—

బ్రహ్మపుత్రకు తూర్పున సేవచేసే సైనికులకోసం స్థాపింపబడిన 'సియాక్' పత్రిక విషయమై, మూడంశములను బ్రిటిషు యుద్ధశాఖాకార్యదర్శి సర్ జేమ్స్ గ్రిగ్ కామన్సులో తన ప్రసంగంలో మరచెను గనక వాటిని తెలియజేసేటందుకని ఇండియా ప్రభుత్వం ఈవిధంగా ఒక పత్రికా ప్రకటన చేసింది:

"సియాక్ పత్రికప్రతి నెల ఒక అణా. ప్రస్తుతం దాని సర్కులేషన్ 10,000 కాపీలు. త్వరలో సర్కులేషన్ అభివృద్ధి కాగలదు. మామూలు పత్రికలతో 'సియాక్' పోటీపడదు. ఇతరపత్రిక లేవీ లభ్యంకాని యుద్ధసర్యల ప్రాంతంలోనే బ్రహ్మపుత్రకు తూర్పున 'సియాక్' పత్రిక కాపీలను అమ్ముతున్నారు."

జపానులో ఖైదీలస్థితి

వై. యం. సి. ఏ. కృషి

న్యూయార్క్, ఫిబ్రవరి 4:—

జపాన్ ఆక్రమిత చైనాలోని యుద్ధఖైదీలకు మత, విద్యాప్రబోధక సౌకర్యములూనమూర్చుటకు వై. యం. సి. ఏ. రక్షణ సంఘంవారికి జపానుప్రభుత్వం అనుమతి ఇచ్చింది. వై. యం. సి. ఏ. ఆహారం సప్లయిచేయడం, వైద్యవసతి కల్పించడం వై. యం. సి. ఏ ప్రస్తుత కార్యక్రమంలో లేదు.

స్పెయిన్ తాటస్థ్యం

మాడ్రిడ్, ఫిబ్రవరి 3:

స్పెయిన్ తటస్థవైఖరినే అనలంబించి వుండునని నేడు ప్రకటించబడినది. ఈ ప్రకటన జరగడానికి పూర్వం మంత్రిమండలి సమావేశం జరిగింది. జనరల్ ఫ్రాంకో సభకధ్యక్షతవహించెను.

స్పెయిన్ ప్రభుత్వప్రకటన పూర్తివివరాలు 2 వ పేజీలో

స్పెయిన్ పరిశ్రమలలో జర్మనులు దూరినారు

బ్రిటిష్‌మంత్రి ప్రకటన

లండన్, ఫిబ్రవరి 3:—

స్పెయిన్ పరిశ్రమలలో జర్మనులు దూరుకొని వున్నారని ఇటీవల తెలియవచ్చినట్లు నేడు కామన్సులో బ్రిటిషు మంత్రి డింగిల్‌ఫుట్ ప్రకటించెను.

స్పెయిన్ కంపెనీలలో కంట్రోల్ అధికారాలు విదేశీయులకు వుండరాదని దేశీయ శాసనం వున్నది; అందుచేత ప్రాసెస్, పేటెంట్ హక్కులను జర్మనులు తమవశం జేసుకున్నారు; టెక్నికల్ సలహాదారులను, ఇంజనీర్లను జర్మనీ సప్లయిచేసిందని బ్రిటిషుమంత్రి వెల్లడిజేసెను.

సింధుప్రభుత్వంపై తెలుగువైద్యుల దావా

కరాచీ, ఫిబ్రవరి 3:—

సింధు రాష్ట్రంలో ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషను రద్దు చేయుచు సింధు శాసన సభ నిరుడు శాసనం గావించెను. ఈశాసనం సక్రమమైనది కాదని, కొందరు వైద్యులు కొప్పూరు (ద. ఇండియా) నుండి వచ్చిన వైద్యులు దావాచేసిరి.

12 మంది వైద్యులు, సివిలు ప్రొసీజరు కోడు 80 సెక్షనుప్రకారం అర్జీపెట్టి, యీ చట్టం పునరాలోచనచేసి, తిరిగి వైద్యుల రిజిస్ట్రేషను అనుమతించాలని కోరిరి. వీరు 1943 నవంబరులో రిజిస్ట్రేషను దరఖాస్తులు రుసుము పంపగా, ప్రభుత్వంవారు నిరాకరించిరి. ప్రాతచట్టం రద్దు చేయుట న్యాయంకాదనియు, తన న్యాయమున కారణం లేనిది, ప్రజలకు యేర్పడిన చట్టబద్ధమగు హక్కులను రద్దుచేయరాదనియు వారు వాదించుచున్నారు.

ఎమెరికి అనారోగ్యం

లండన్, ఫిబ్రవరి 3:—

ఇండియామంత్రి ఎమెరికి పడిసెం పట్టింది. పక్కమీదనుంచి లేవడంలేదు. రెండు మూడు వారాలవరకు ఏపనీ చూడడు.



పెండరు

శుద్ధపరచిన

వేరుశనగనూనె

ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో నెలబరకటికి 1000 టన్నులు చొప్పున సప్లయిచేయుటకు

పేరుపొందిన మిల్లుదార్లు, మర్చంట్లనుండి టెండర్లు కావలయును.

(పూర్తి మొత్తమునకు టెండరు యివ్వజాలనిచో, నెలవారి కనీసము 100 టన్నులకు టెండరు యివ్వవచ్చును.)

అమ్మకపుదారుల స్టేషనునుంచి ఎఫ్.ఒ.ఆర్.కు సప్లయిచేయవలెను.

తక్కువ మొత్తపు టెండరు అంగీకరింపబడును.

పూర్తి వివరములకు క్రిందివారికి వ్రాయుడు:

THE VICTOR OIL CO., LTD.,
11, Clive Street, CALCUTTA.

ఎండబెట్టినఫలములు

బ్లూ బర్డు బ్రాండ్

ఖర్జూరంపండ్లు-ఇరానివి-ద్రాక్షపండ్లు-కిస్‌మిస్ పండ్లు-అంజీరపండ్లు నెల్లోఫేన్ పేకెట్లలో

అత్తిపండ్లు (1944 పాత) సీసా డబ్బాలో ద్రాక్షపండ్లు; అత్తిపండ్లు నెల్లోఫేన్ పేకెట్లలో

అత్తిపండ్లు గాని సీసాడబ్బాలో గాని ద్రాక్షపండ్లు ప్రత్యేకంగా నెల్లోఫేన్‌లో చుట్టబడును.

SIQUEIRA & SON,
121, Fort Street, Bombay.

ARP

వేలమ్ అమ్మకము

రెండు పెర్ప్లెక్స్ బండ్లు (లైట్ రన్నింగ్ టాలీలు) 1934 మోడల్. మద్రాసు మౌంటురోడ్, 36-డి నెంబరులోని ఏ. ఆర్. పి. వర్క్‌షాపువద్ద 14-2-44 తేది ఏ. ఆర్. పి. ట్రాన్సుపోర్టు ఆఫీసరుగారిచే బహిరంగముగా వేలములో అమ్మబడును. కొనదలచినవారు పై స్థలములో ఆఫీసువేళలలో ఉదయం 9 గంటలు మొదలు సా॥ 5 గంటల వరకు సదరు బండ్లను పరిశీలించుకొనవచ్చును.

ఏ.ఆర్.పి. కంట్రోలరు, మద్రాసు.

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి

ధన్వంతరి

మంచి బలమును కలుగజేయును

శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసి, ఏలూరు.

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

పెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0.

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం.

టైఫస్, టైఫాయిడ్, ఉష్ణము, స్మారకము తప్పట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

పెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.

మలోలినా

మలేరియా, కాలఅజార్, అప్పుడప్పుడు వచ్చు పురాణజ్వరము, లివర్, స్ప్లీను ఉబ్బరము, కామెర్లు వగైరాలకు దివ్యమైన ఔషధం. క్వినైన్ వలె దీనివల్ల దుష్ప్రభావములు కలుగవు. జ్వరాన్ని, జ్వర లక్షణాలను త్వరలో పోగొట్టును. మలేరియాజ్వర పీడితులను గర్భిణీస్త్రీలు కూడ వాడవచ్చును.

RAYMANN LABORATORIES,
Post Box No. 12210, Calcutta.

సోల్ డిస్ట్రిబ్యూటర్లు: (1) విశ్వకర్మ కంపెనీ, (2) తణుకు, పశ్చిమగోదావరిజిల్లా.

"స్టెడ్"



గ్రామోఫోన్ సూదులు

ఇంకను హెచ్చు శబ్దమునకు పెద్దకంపెనీవారి గ్యారంటీ.

జె. సైడ్ అండ్ కో, లి॥ చెన్నై.

కాఫీ ఉపహారంలో అమితరుచులు

40 మాత్రలపెట్టె 1-2-0
శాంపిల్ ప్యాకెట్ 0-1-0

నిర్భయముగా వాడవచ్చును

ప్లేటెక్స్, ట్రాన్సులింగు ప్రైవేటు లిమిటెడ్

మద్రాసు, అరుణాచలాచారివీధి

గంటల పంచాంగం

స్వభాను సం॥ మాఘ శు॥ ద్వాదశి 1944 సం॥ ఫిబ్రవరి 5 శనివారం

శ॥ ద్వా తె 6-3 సు॥ ఉ 10-38 వర్జ్యం రా 7-30 ల 9-11 కు.

శు॥ త్రయోదశి ఫిబ్రవరి 6 ఆదివారం

ఆ॥ త్ర తె 7-17 ఆర్ద్రా ఉ 11-57 వర్జ్యం రా 12-51 ల 2-34 కు.



ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ మాఘ శు॥ ద్వాదశి

శనివారము

ఆగ్రహ మెందుకు?

జిన్నాగారి పద్ధతులు విచిత్రమైనవి. 'పాకిస్థాన్'నుగురించి అతని మొండిపట్టు, ప్రత్యర్థులకే కాదు, మిత్రులకు గూడ విస్మయము గల్గించుచున్నది; జిన్నాగారి వైఖరి వలన, మహమ్మదీయులకు లాభము గల్గుటలేదు సరిగదా, హిందువులును మహమ్మదీయులును ఇతర భారతీయులందరుగూడ పారతంత్ర్య శృంఖలములలోబడి మ్రగ్గవలసి వచ్చుచున్నది. ఇట్టి స్థితిలో జిన్నాగారు బ్రిటిషు సామ్రాజ్య తత్వపు ఏజెంటుగ వ్యవహరించుచుండెనను భావము, ఈ దేశమునందన్ని సంఘములవారి యందును ప్రబలముగ వ్యాపించుట యందు ఆశ్చర్య మేమియు లేదు.

జిన్నాగారి కీయారోపణలు రోషము గల్గించినటులున్నది. బొంబయిజిల్లా ముస్లిం విద్యార్థి ఫెడరేషనునందు జిన్నాగారు ప్రసంగించుచు ముస్లిములందరపైననూగూడ ఇట్టిఆరోపణ గావింపబడెనని ఖండించిరి. మాకు దెలిసినంత వరకు, పాకిస్థాన్ సిద్ధాంతము నంగీకరించువరకు దేశమునందలి ఇతరపక్షముల నాయకులతో మాటలాడుటకు గూడ నిరాకరించుచున్న జిన్నాగారిపై మాత్రమే ఇట్టి విమర్శలు గావింపబడుచున్నవే గాని ఇతర మహమ్మదీయులపైగాదు. భారత జాతీయ స్వాతంత్ర్యము కొరకు కారాగారవాసముల సహించుచున్న ముస్లిములెందరోయున్నారు. పాకిస్థాన్‌వాద మే మాత్రము సంగీకరింపని ఇతర మహమ్మదీయ నాయకులెందరో యున్నారు. పాకిస్థాన్‌గోరు ముస్లిములలోగూడ, జిన్నాగారి "మొండిపట్టు"ను ఏ మాత్రము హర్షింపని ముస్లింనాయకులనేకులు ముస్లిలీగునందేయున్నారు. అట్టిచో 'ముస్లిముల' పై నిట్టి అరోపణ గావింపబడెనని జిన్నాగా రనుటకంటె అభూతకల్పనయుండదు. బహుశా, జిన్నాగారిట్లనుటలో తానూ, తన సృష్టియగు ముస్లింలీగు మాత్రమే భారత మహమ్మదీయ ప్రపంచమంతయునని భావించియుండవలెను.

అయితే, జిన్నాగా రెంత ఆగ్రహపడినా, తన హిరణ్యాక్ష వరముల వదలుకొని, దేశమునందలి ఇతరపక్షములతో సమాధానవైఖరి ననుసరించువరకు, ఇట్టి ఆరోపణలను తప్పించుకొన లేరు. ఏ రాష్ట్రమైనా, ఏ ప్రాంతమైనా, భావి భారత సమాఖ్యలో చేరుటకిష్టము లేనిచో విడిపోయి, ప్రత్యేక ప్రభుత్వంగా ఏర్పడవచ్చునని, క్రిప్సుద్వారా పంపిన సందేశంలో బ్రిటిషుప్రభుత్వం సూచించినది. ఏ ప్రాంతపు ప్రజలుగాని ఇష్టపడని యెడల, వారిని సంయుక్త భారత రాజ్యాంగమున నిర్బంధముగ చేర్చుకొను నుద్దేశంలేదని కాంగ్రెసు కార్యసంఘము, గాంధి మహాత్ముడూ గూడ స్పష్టముగ ప్రకటించి యుండిరి; ఇంతకంటె గాంధిమహాత్ముడు గాని కాంగ్రెసు గాని ఏమిచేయ గలరు. వ్యక్తిగతముగ వారి కిష్టమున్నను గూడ ప్రజల తరపున పాకిస్థాన్‌ను అంగీకరించుటకు వారికి కీడు గలఅధికారమేమి! ఇట్టి స్థితిలో దేశ విభజనకు ఇపుడే కాంగ్రెసు అంగీకరించి తీరవలెనని పట్టుపట్టుట, కాంగ్రెసుయొక్క శక్తి కతీతమగు కార్యమని జిన్నాగారికితెలియదా!

అదిగాక, మహమ్మదీయులలో నూటికి 99 వంతుల ప్రజలు ముస్లిం లీగును, 'పాకిస్థాన్' సిద్ధాంతమును ఆమోదించి దృఢముగ బలపరచుచుండిరని జిన్నాగారే ప్రకటించిరి. అది నిజమైన యెడల, జిన్నాగారికి తమ బలమునం దంత నమ్మకమున్నయెడల, క్రిప్సు గావించిన సూచనతోడను, కాంగ్రెసు తీర్మానముతోడను ఏల సంతృప్తిపడరాదు? పాకిస్థాన్ ప్రాంతపు ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు మహమ్మదీయులే గదా. ఆ ప్రాంతములలో మహమ్మదీయులందరు జిన్నాగారు చెప్పినట్లు పాకిస్థాన్ గోరుచో, ఆ ప్రాంతములలో దీనిని అధికసంఖ్యాక నిర్ణయముగ నొనర్చుకొనుటకు ఏవిధమగు ప్రతిబంధకముగాని, కష్టముగాని యుండదు గదా! కనుక జిన్నాగారు ఇక, కాంగ్రెసుతోడను ఇతరజాతీయ పక్షములతోడను చేతులు కలపి, భారతస్వాతంత్ర్యము కొరకు ఎందుకు కృషి సల్పగూడదు?

కాంగ్రెసుకు కావలసినది, భారత ప్రజాబాహుళ్యానికి స్వపరిపాలన లభించుట, భారత జాతికి పారతంత్ర్యముతొలగుట మాత్రమే. ఆ స్వపరిపాలనాధికారాన్ని భారతీయులలో ఏసంఘంవారు చలాయించుచుండిరనే విషయంతో వారికి ప్రసక్తిలేదు. భారతజాతికి స్వాతంత్ర్యం లభించిన తరువాత గదా, హిందువులుగాని మహమ్మదీయులుగాని దానిని పంచుకొనుట, విభజించుకొనుట! అర్థము లేని తగాదాలు, అసాధ్యమగు పరతులు పెట్టి దేశస్వాతంత్ర్య సాధనకే, అడ్డు తగులుచు దాస్య శృంఖలాలను మరింత దృఢమొనర్చేవారిని, బ్రిటిషు సామ్రాజ్యతత్వపు మిత్రవర్గమని అనటంలో తప్పేమి! ప్రజలిట్లనుచుండిరని జిన్నాగారికి ఆగ్రహమెందుకు?

సెక్యూరిటీ ఖైదీలకు లేఖల సౌకర్యాలు

బెంగాలు అసెంబ్లీలో ప్రశ్న

కలకత్తా, ఫిబ్రవరి 3:—

1942 సం॥ ఆగస్టు 8 తేదీని ఆ తరువాత అరెస్టు అయి యిపుడు మిద్నాపూరు జెయిలులో నుండే సెక్యూరిటీ ఖైదీలు లేఖలు వ్రాసే విషయమున సంప్రదింపుల విషయమున కొన్ని సౌకర్యాలు త్యజించిన సంగతి నిజమే యని బెంగాలు అసెంబ్లీలో ప్రధాని ఎస్. నాజిముద్దీన్ గారు ఒక ప్రశ్నకు ప్రత్యుత్తరములో చెప్పిరి. మిద్నాపూరు జిల్లా దౌర్జన్యచర్యలను ప్రోత్సహిస్తూ అపుడు జరిగిన ప్రచారం మూలమున ఏర్పడ్డ పరిస్థితిలో అట్టిచర్య తీసుకోవలసి వచ్చిందని వారు సమాధాన మిచ్చిరి.

నాజీల వ్యర్థప్రయత్నం

హిట్లర్ ప్రసంగంపై జెక్ అధ్యక్షుని వ్యాఖ్య

లండను, ఫిబ్రవరి 3:—

సోవియట్ యూనియనుకు, మిత్రమండలికి మధ్య కలహం పుట్టించుటం నాజీల తరం కాదని హిట్లర్ ప్రసంగంపై వ్యాఖ్యానిస్తూ జెక్ రాజ్యాధ్యక్షుడు డాక్టర్ బెనిష్ ప్రకటించెను. ఇంత రంగన్నాహం అతిశయంగా జరిగిపోయిన్నదనీ, దీర్ఘకాలం ఆత్మసంరక్షణ జర్మనీ చేసుకోగలగడం అసంభవమనీ ఆయన అభిప్రాయపడెను.

బ్రిటిష్ అధికారులమౌనం

రష్యాపూర్వులయెడ ఆంగ్లేయుల ఆసక్తి

సోవియట్ విధానం: ప్రవదా వ్యాఖ్య

లండను, ఫిబ్రవరి 3:—

రష్యాఅంతర్ వ్యవహారాలలో మూడ్నే రాజ్యాంగ విధానం మార్పుకు కారణమని ప్రవదా చెప్పినట్లు మాస్కో రేడియో బ్రాడ్‌కాస్టు చేసింది. యుద్ధంవల్ల ఏర్పడిన క్లిష్ట పరిస్థితులలో రష్యాకు, ఇతర దేశాలకు వుండేసంబంధం మరింత సన్నిహితమై బలపడింది. హిట్లరుమీద కత్తిగట్టిన రాజ్యాలు కదనరంగంలో కలసిమెలసి వ్యవహరించుటమే గాక, యుద్ధానంతరంగూడా సామరస్యంతో కృషిచేయ్యటానికి, చిరతరమైన సంబంధాలు నెలకొనటానికి ఇప్పుడే పునాదులువేసినట్లయింది. సోవియట్ అంతర్జాతీయ సంబంధాలు దినదిన ప్రవర్ధమాన మౌతున్న కొద్దీ విదేశాంగ బాధాపరిపాలనకు దోడు విశాలమైన సన్నాహాలు విశేషమైన ఏర్పాట్లు ఊండితీరాలి. సోవియట్ యూనియన్ రిపబ్లిక్‌లు సర్వతోముఖంగా విలసిల్లాలంటే రష్యాదరహాం మీద చేసుకున్న బడంబడికలు హంగులు సరిపోవు.

సంస్కరణల అంతరార్థం?

లండను, ఫిబ్రవరి 3:—

రాయిటర్సు రాజకీయవిశ్లేషకు డిట్లు ప్రస్తుతాన్నాడు:— బ్రిటిషు అధికారవర్గాలవారు రష్యా రాజ్యాంగసంస్కరణల యెడ అమిత ఆసక్తికనపరచి ముఖ్యమైన మార్పుల అంతరార్థాన్ని గ్రహించటం తప్పితే వాటినిగూర్చి ఏమీ వ్యాఖ్య చెయ్యలేదు. కాబ్లెహాల్ చెప్పినట్లు ఆ వ్యవహారం పూర్తిగా రష్యాకు చెందిన విషయమే. కాలం గడిచాక వాటి ఫలితాలేమో తేలతాయి. ఒక విధంగా ఈ సంస్కరణలు 1923 సం॥లో రిపబ్లిక్‌లు నిర్మించటానికి పూర్వం రష్యా వుండే స్థితిలోకి తీసుకుపోయాయని చెప్పవచ్చు. 1917 లో సోవియట్ రిపబ్లిక్‌లు దేని కడి ఒడంబడికలు చేసుకోవటం విదేశాంగనీతిని నిర్ణయించుకోవటం జరుగుతూ వుండేది. 1921 లో లిథువేనియాతోనూ 1922 లో టర్కీతోనూ, యూక్రేన్ గావించుకున్న ప్రత్యేక ఒడంబడికలే యిందుకు సాక్ష్యం. 1923 నుంచీ గూడా సోవియట్ యూనియన్ అన్ని రిపబ్లిక్‌ల తరపున విదేశీవ్యవహారాలను నడుపుకోవటం మొదలుపెట్టింది. అయితే ఆయా రిపబ్లిక్‌ల అభిప్రాయాలను ఆలించి పాలించటానికని ఆయా రాష్ట్రాలలో సోవియట్ యూనియన్ తన ప్రతినిధులను నియమించింది. గత 20 యేండ్లుగా రిపబ్లిక్‌లు సాంఘికంగాను, పారిశ్రామికంగాను వ్యాప్తి చెందితగిన అనుభవాన్ని గడించి పెరిగి పెద్దవైనాయని సంస్కరణల అంతరార్థంగా గోచరిస్తుంది. అంతేగాకుండా విదేశాలలో వాటి వ్యవహారాలను అవి స్వతంత్రంగా తీర్చి దిద్దుకోగల సమయం గూడా ఆసన్నమైందన్నమాట. అల్లాంటి ప్రాతినిధ్యం ఇప్పుడే అన్ని రిపబ్లిక్‌లకు వుండ నవసరంలేదు. ఆయా రాజ్యాలకు రాష్ట్రాలకు వుండే పరస్పరాశ్రయం మీద ప్రాతినిధ్యం వుంటుంది. అంటే ప్రస్తావనకు యుక్రేన్ విషయం తీసుకుందాం. పోలండు, జెకోస్లేవోకియా, ట్రాన్స్ కాకేషియా, టర్కీ, పెర్షియా మొదలగు రాజ్యాలకు యుక్రేన్ తన స్వంత ప్రతినిధులను పంపుకోవచ్చు.

సంస్కరణలవల్ల అంతర్జాతీయ సమావేశాలలో రష్యాప్రాధాన్యం, పలుకుబడి హెచ్చుగలదని ఒకవ్యాఖ్య. అయితే, ముఖ్యమైన విధానాలేమన్నా ఇదమిత్థమని నిర్ణయించాలంటే, అధిక సంఖ్యాకమైన పీట్లున్నా అంతర్జాతీయ సమావేశాలలో ప్రయోజనం వుండ దన్నమాట తెలుసుకోవాలి. రష్యాలో చేరటానికి ఒకవిధంగా బాల్టిక్ రాజ్యాలకూ ఇష్టమే. ప్రపంచమూ హర్షిస్తుంది. బాల్టిక్ రాజ్యాలకు స్వాహా చెయ్యడమే సంస్కరణల తాత్పర్య మిదే నని కొంద రంటున్నారు. జర్మను ప్రచారమంతా ఈవిధంగా సాగుతోంది. మాస్కో ఈ పోకోకోరాలను యెంతమాత్రం పైకెంచదని నిస్సందేహంగా చెప్పవచ్చు.

రైల్వేఛార్జీలు పెంచే ఆలోచన

బొంబాయి కార్పొరేషను ఆసమ్మతి

బొంబాయి, ఫిబ్రవరి 3:—

రైల్వేలలో ప్రయాణికుల ఛార్జీలను హెచ్చించే ఆలోచనను తీవ్రంగా ఖండిస్తూ ఈ దినం బొంబాయికార్పొరేషను ఒక తీర్మానం గావించెను. తీర్మానమును ప్రతిపాదించిన శ్రీ జమ్నాదాస్ మెహతా యం. యల్. ఏ. గారిలా నుడివిరి. ప్రయాణికుల సౌకర్యాలు రైల్వేలలో కడుహీనముగా నున్నవనియు, రైల్వేలకు యిప్పటికే అమితలాభాలు వస్తున్నవనియు, అట్టివారి మీద్ల యిపుడు ఛార్జీలు పెంచుట యేమాత్రం సరికాదని కార్పొరేషను అభిప్రాయమునిరి. పై తీర్మానమును ఇండియా ప్రభుత్వానికి పంపవలసిందిగా సభ్యులు మేయరును కోరిరి.

భారతదేశమునందలి విదేశ శరణాగతులు

స్వదేశములకు పంపుటకు లోకోద్ధరణసంఘ సహాయము

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:—

బర్మాబోను, దూరప్రాచ్యము లో పుట్టినట్టియు, స్థిరనివాసము ఏర్పరుచుకొనియుండినట్టియు భారతీయులు చాలమంది యిప్పుడు భారతదేశములో శరణాగతులుగా నున్నారు. యుద్ధానంతరము ఆ ప్రాంతములకు విముక్తి చేకూరగానే, ఈ శరణాగతులను స్వదేశములకు పంపుటకు మిత్రమండలివారి లోకోద్ధరణసంఘము తోడ్పడునని తెలియుచున్నది. లోకోద్ధరణసంఘమువారి ఒడంబడికను భారతశాసనసభ గ్రహింపవలసిన యెడల సదరు సంస్థయొక్క దూరప్రాచ్య ప్రాంతీయ కమిటీలోగూడ భారతదేశమునకు సభ్యత్వము చేకూరును. ఇతర దేశములలో తలదాచుకొనుచున్నవారిని స్వదేశములకు పంపుటకు గాకొనదగిన చర్యలవిషయమై లోకోద్ధరణసంఘ డైరెక్టరు జనరలకు సలహానొసంగుట సదరుప్రాంతీయ కమిటీ కర్తవ్యములలో నొకటిగా నుండును.

యుద్ధం మూలకంగా ఇతర దేశములలో తలదాచుకొనుచున్న మిత్రమండలి పౌరులను యుద్ధానంతరము స్వదేశములకు పంపుట కన్నివిధముల తోడ్పడవలెనని లోకోద్ధరణ సంఘ ప్రథమ సమావేశములో నిర్ణయింపబడెను. ఇట్లు పంపబడువారిలో యిప్పుడు భారతదేశములో నున్న బర్మా, దూరప్రాచ్య భారతపౌరులు గూడ నుందురు.

దూరప్రాచ్య ప్రాంతీయ కమిటీలో సభ్యత్వము వహించు హక్కు మాత్రమే గాక అన్యదేశములయందు శరణాగతులను స్వదేశము పంపుటకుగాను లోకోద్ధరణసంఘ మేర్పరిచిన 'టెక్నికల్ కమిటీ'లో గూడ సభ్యత్వము వహించు హక్కు భారతదేశమున కుండును.

సర్ జయతిలక నియామకోద్దేశ్యము

సింహళప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రకటన

కొలంబో, ఫిబ్రవరి 3:—

సర్ బారన్ జయతిలకను భారతదేశమునుండి పిలిపించవలెనని యిటీవల ప్రెస్ కాన్ఫిలలో ప్రతిపాదింపబడిన తీర్మానమును గూర్చి సింహళప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈక్రింది ప్రకటన గావించుచున్నాడు:—

కేవలము బియ్యము తెప్పించుకొనే ఉద్దేశ్యముతో సర్ బారన్ జయతిలక్ గారిని భారతదేశములో సింహళప్రతినిధిగ నియమింపలేదు. భారతదేశమునకును సింహళమునకును యిప్పటికంటె యెక్కువ సభ్యభావము కలుగజేయుటకును, ఉభయదేశములవారికి సంబంధించిన సమస్యల నెప్పటికప్పుడు పరిష్కరించుటకును, భారతదేశమునుండి సింహళమునకు ఆహారము సరఫరాయగునట్లు చూచుటకును బారన్ జయతిలక్ గారు నియమింపబడిరి. ఆహార సమస్యను ఆయన సర్వతోముఖముగా విచారించి పరిష్కరించునని ఆశించుచున్నాము. ఇంతవరకు ఆయన చేసినపని సింహళమునకు లాభదాయకముగా పరిణమించినది.

స్వర్గీయులలో సంప్రతింపులు

రేడియో ద్వారా జరుగవచ్చునని ఆస్ట్రేలియా దేశీయుని ఆశ

సిడ్నీ, ఫిబ్రవరి 3:—

బ్రదికియున్నవారు చనిపోయినవారితో మాట్లాడుదుగాజు వచ్చునను ఆశమేడు సర్ ఎల్విన్ బ్రాన్ ప్రిస్కగారు వెలిబుచ్చిరి. బ్రిటనునుండి ఆస్ట్రేలియాకు సరాసరి వచ్చిన మొదటి సందేశమును స్వీకరించి యుండిన సర్ ఎల్విన్ బ్రాన్ ప్రిస్కగారిట్లు చెప్పిరి: చనిపోయినవారి ఆత్మలతో రేడియోలో మాట్లాడుదుగాజు యెప్పుడో ఒకప్పుడు వచ్చునని ప్రపంచము ఆశింపవచ్చును. చనిపోయినవారి ఆత్మలు ఇంకను జీవించియున్నయెడల వారు బహుశః విశ్వవ్యాప్తమైన మన ఆకాశతత్త్వమునందు గాక మరియొక ప్రపంచములో నివసించుచుండవచ్చును. భిన్నభిన్న విద్యుత్తరంగ ప్రసారములకు అనుగుణముగా ఆత్మతాత్మలు కొంతప్రతిచలనము చూపిన చూపవచ్చును. నిస్పృహాస్త్రజ్ఞులు ఓరిమి కేవలము యాదృచ్ఛిక మయి భావమును విడనాడి, జీవిత క్రమము సంకల్పపూర్వకముగా, ప్రయత్నపూర్వకముగా రచియింపబడెనను అభిప్రాయమునకు వచ్చిరి.

1942 తుపానులో 15745 మంది చనిపోయిరి

బెంగాలుమంత్రి ప్రకటన

కలకత్తా, ఫిబ్రవరి 3:—

1942 అక్టోబరులో మిద్నాపూరు, 24 పరగణాలలో సంభవించిన తుపానునందు 15745 జనులు, 210325 పశువులు చనిపోయినట్లు బెంగాలు రెవిన్యూమంత్రి శ్రీ తారకనాథ ముఖర్జీగారు బెంగాలు అసెంబ్లీలో యీవారాళ సాయంత్రం ఒకప్రశ్నకు ప్రత్యుత్తరములో తెలిపిరి.

దాదాపు 12 కోట్లరూపాయల పంటలును మిద్నాపూరుజిల్లా సాదర్, తంలుక్ సబ్‌డివిజనులలోనుండిన అన్ని బియ్యంపరులు 448157 యిండ్లు పాడైనవనికూడా వారు చెప్పిరి.

తుపానుబాధితుల సహాయార్థం 1943 అక్టోబరు 1 వ తేదీవరకు దాదాపు రూ 3 కోట్ల మొత్తమును ప్రభుత్వం వ్యయపరచినది. 22 లక్షల జనాభాయుండిన 4296 చదరపుమైళ్ల ప్రదేశము యీ తుపాను మూలమున నష్టపడెనని వారు నుడివిరి.

తౌను బాధితుల సహాయ్యమునకు ఖర్చు

తౌనుబాధితులసహాయ్యపు పనులకై బెంగాలు ప్రభుత్వం యిప్పటికి రూ 11500000 లకు తక్కువ లేకుండా ఖర్చుఅయిందనీ అందుర్భిక్షకోట్ల రూపాయలు, అన్న వస్త్రాల పంచుటకు వ్యయమైనదనీ ప్రభుత్వపు లెక్కలు దెలుపుచున్నవి.

స్త్రీలకు ప్రత్యేక విద్యావిధానం ఉండవలెను

శ్రీ పట్టభద్రులకు శ్రీ ప్రకాశ్‌గారి ఉద్బోధము

అలహాబాదు, ఫిబ్రవరి 3:

అత్యంత వైభవముతో నలరారు స్వతంత్ర భారతదేశములో నివసించుటకు విద్యార్థినులు అర్హత సంపాదింపవలెనని అలహాబాదు మహిళా విద్యాపీఠ పట్టప్రదాన సభయం దుపన్యసించుచున్న శ్రీప్రకాశ్ గారుద్బోధించిరి. విద్యాపీఠ ఉపాధ్యక్షులు డా॥ కె. ఎన్. కాట్జూగారధ్యక్షత వహించిరి.

స్త్రీలకు ప్రత్యేకమగు విద్యావిధానముండవలసిన ఆవశ్యకతను స్పష్టముచేయుచు శ్రీ ప్రకాశ్‌గారిట్లు చెప్పిరి:

ప్రాథమికవిద్య బాలురకును, బాలికలకును ఒకే విధముగా నుండవచ్చును. కాని తరువాత బాలురకొక విద్యావిధానము, బాలికలకు మరియొక విద్యావిధానము వుండుటవసరము. బాలికలు వివాహమాడి సంసారబాధ్యతలను నిర్వర్తింపవలసిన వారగుటచే వారి విద్యావిధానము విలక్షణమైనదిగా నుండుటవసరము.

ఏకము, అవిభాజ్యము

మనలో ఐకమత్య మవసరము- భారతదేశము ఏకము, అవిభాజ్యమునని మన చరిత్ర, విజ్ఞానము, వాఙ్మయము ఘోషించుచున్నవి. మత విభేదము లుదయించి, స్వాతంత్ర్య గమ్యస్థానము చేరుటకు మనము గావించుచున్న ప్రయత్నములను నిరోధించుచుండు టెంతయు శోచనీయము.

భవిష్యత్ ప్రపంచ వ్యవస్థలో భారతదేశము అత్యంత ప్రాముఖ్యము వహింపగలదు. వైభవోపేతమగు స్వతంత్ర భారతదేశములో నివసించుటకు విద్యార్థినులు అర్హత సంపాదింపవలెను.

విదుషీ, ఆనర్సు పరీక్ష, విదుషీ (సామాన్య)పరీక్ష, విద్యావినోదిని, ప్రవేశిక పరీక్షలలో నుత్తీర్ణులైన దాదాపు 89 మంది బాలికలకు సభలో పట్టములు, సర్టిఫికెట్లు ప్రసాదింపబడెను.

రేషనింగు నిబంధనల అమలు

ప్రభుత్వోద్యోగికారు సోదా

పోలాపూరు, ఫిబ్రవరి 2:—

ఇన్‌కంటాక్సు ఆఫీసరు వి. ఎస్. కేలుగారు సిబ్బందితో సహా బొంబాయినుండి పోలాపూరు కారులో జెర్లుమండిగా రేషను పోలీసులు కారు నాపి సోదా చేసిరి. కారులో 40 నేర్ల బియ్యము, ఒక కిరసనాయిలు డబ్బా, రేషను చేయబడిన మరికొన్ని వస్తువులు కనబడెనని తెలియుచున్నది. పోలాపూరులో కేల్‌గారి బంగళానుగూడ పోలీసులు సోదా చేయగా వారికి 150 నేర్ల బియ్యము, రేషను చేయబడిన యితరవస్తువులు కనబడెననియు, అవి జప్తుచేయబడెననియు తెలియుచున్నది.

ప్రొఫెసరు ధన్వాలీ విడుదల

వర్ధ, ఫిబ్రవరి 3:—

జనవరి 26 వ తేదీన అరెస్టయిన ప్రొఫెసరు ధన్వాలీగారు విడుదలైరి.

స్పెయిను తాటస్థ్యం

ప్రభుత్వప్రకటన

మాడ్రిడ్, ఫిబ్రవరి 4:—

స్పెయిను ప్రభుత్వం నేడీక్రింది ప్రకటన గావించింది:

స్పెయిను మొదటనుంచీ తటస్థంగానే వుంటున్నది. ఇంతవరకూ త్రికరణశుద్ధిగా ఆ తాటస్థ్యాన్ని అనువర్తించింది. ఇకముందు గూడ తన తాటస్థ్యాన్ని నిలుపుకోడానికే నిశ్చయించుకుంది. స్పెయిను ప్రజలు, స్పెయినులోనివిదేశీయులు గూడా, ఆవిధంగా ఖచితమైన తాటస్థ్యాన్ని అనువర్తించాలి. అలా అనువర్తించేటట్లు చేయడానికి స్పెయిను ప్రభుత్వం దృఢంగా నిశ్చయించుకుంది.

ఇదేవిధంగా, ఇతర దేశాలుగూడా స్పెయినుతాటస్థ్యాన్ని అంగీకరించి మన్నించాలి. అందుకు విరుద్ధంగా, ఏ ప్రభుత్వం ఎటువంటి ఒత్తిడి చేయడానికి ప్రయత్నించినా స్పెయిను ప్రభుత్వం ఏమాత్రం సహింపదు.

సంపూర్ణ స్వాతంత్ర్య చిహ్నమగు ఈ హక్కును ఇతర ప్రభుత్వాలుగూడ మన్నించి తీరవలసియుంటుంది.

స్పెయినుయొక్క తాటస్థ్యాన్ని ఇతర ప్రభుత్వాలు అన్నీ మన్నించేటట్లు చేయడానికి అవసరమగు రక్షణసన్నాహాలన్నిటిని ప్రభుత్వంవారు ఇదివరకే చేసియుంచారు.

స్పెయిను విదేశాంగమంత్రి కౌంటుజోర్డానాగారు ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల గురించి అందు ముఖ్యముగ స్పెయినుకు సంబంధించిన వ్యవహారములనురించి తయారుచేసిన మెమోరాండమును, మంత్రివర్గంవారు దీర్ఘంగా చర్చించినపిదప, పై ప్రకటనను గావించిరి.

రష్యాయుద్ధం

1-వ పేజీ తరువాయి

చున్న రష్యనుసేన కొంత వరకు ముందుకుపోయెను.

నార్వాకు దక్షిణంగా (1) మలయాపోవయా అను పట్టణమును రష్యనులు పట్టుకొన్నారు. ఇది స్లాంట్సీ రైల్వే జంక్షనుకు 2 మైళ్ల దూరంలో ఉంది. నార్వానదీముఖము ఎస్టోనియాసరిహద్దులనుంచి 8 మైళ్ళ దూరంలో ఎస్టోనియా రాజ్యమందున్నది. లియూబానుకు దక్షిణంగా నైరృతిగా రష్యనుసేనలు ముందుకుపోయి రోట్కా అనే రైలుస్టేషనును పట్టుకొనెను. నోవోపోకో లింకునుంచి పడమరగా పురోగమించిన రష్యనుసేన మలైపోకో లింక అను ప్రదేశమును ఆబోవో అను రైలుస్టేషనును పట్టుకొనెను.

బాటెస్కాయా వద్ద జర్మనులు తీవ్రంగా పోరాడుచున్నారు. రష్యనుసేన మూడు ముఖాలుగా ముందుకు పోవుచున్నది:—(1) లెనిన్గ్రాదు లుగా రైలుమార్గము వెంటనే, (2) లెనిన్గ్రాదు - బాటెస్కాయా రైలుమార్గము వెంట (3) లెనిన్గ్రాదు-టాయా రైలుమార్గమునకు పూర్వపైపున ఉన్న ప్రాంతంలో మూడోవో నుంచి.

నార్వానుంచి జర్మనులు వెనుకకు పారిపోవుచున్నారు.

పోలెందులోని రోవ్నో పట్టణమును లక్ అనే పట్టణమును జర్మనులు ఖాళీచేసి వెళలిపోయిరని జర్మను ప్రభుత్వం ప్రకటించెను.

యూక్రేను రంగంలో నీప్రోపెట్రోవ్స్కుకు నైరృతిగా పెద్దయుద్ధము జరుగుచున్నదనియు, క్రివోగ్రాదుకు, చెలయాసెంక్కాపుకు మధ్య పోరాటం, తీవ్రంగా జరుగుచున్నదనియు జర్మను ప్రభుత్వం ప్రకటించెను.

యూక్రేనురంగంలో దక్షిణరంగమున్నూ దినపరంగమున్నూ రెండు కలవు. ఈ రెండు రంగములలోని రష్యనుసేనలు క్వెనిగోరోడ్కా-సోక్-లా అనే ప్రాంతంలో కలిసికొనెను. ఈ విధంగా రెండు రష్యను సేనలు కలిసికొనటవల్ల మధ్యనున్న 9 జర్మను పదాతి డివిజను సేనయున్నూ ఒక టాంకు డివిజను జర్మను సేనయున్నూ బంధింపబడినవి. (1) క్వెనిగ్రోడ్కా (2) స్పోలా (3) క్వైలా (4) బోసుస్లావ్ (5) ఆవ్‌కాసేవు (6) బోబ్రిన్స్కాయా (7) క్వెర్కోవో (8) మిరోనోవ్కా అను పట్టణములు రష్యనుల వశమైనవి.

యూక్రేను రంగంలో విజయసూచకముగా మాస్కో నగరంలో నేటిరాత్రి 8 గంటలకు 224 ఫిరంగులు 20 పర్యాయములు కాల్చబడునని స్టాలిను ప్రకటించెను. డినీపరు వలయంలోని క్వైలా రష్యనుల వశమైనది. ఇది రైల్వే జంక్షను.

కలకత్తాలో చావులు

కల

అనుభవహోమోపతి వైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు తేటతెలుగులో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయున్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు ఔషధములు. స్వల్పధరలు. రు 0-1-3 మందుతో 100 మంది రోగులకు ఔషధమియ్యవచ్చును. ఇయ్యది హోమోపతివైద్యశాలవారి పాఠ్యగ్రంథము. దీనిని వెల రు. 4/- కొలదిప్రతులుమాత్ర మేగలవు.
N. B. కాగితముదర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.
హోమోపతి మెడికల్ హాల్, రింతాడగోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

సంతానం తప్పక కలుగును

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం జరిగిన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరుసగా రోజు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు పలుమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.

బర్‌ప్రెగ్‌నాల్' సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 వేరు.

ఆర్డర్లను యీడనుప అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 2 (2-69)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

చిత్తూరు ధాన్యంకంట్రోలు తహసిల్దారు లంచంకేసు

పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాక్ష్యం

సబ్‌మేజిస్ట్రేటుకోర్టులో విచారణప్రారంభమైంది

చిత్తూరు, ఫిబ్రవరి 3:

చిత్తూరు ధాన్యం కంట్రోలు తహశీల్దారు గారిని లంచములు పుచ్చుకొనె మన్నారను నేరముక్రింద గతమాసంలో అరెస్టుచేసిరి. ఇంతకాలం వారు రిమాండులో వున్నారు. మొన్నటిదినం చిత్తూరు డిప్యూటీ మేజిస్ట్రేటుగారి ఎదుట విచారణ ప్రారంభమైనది. మొదట చిత్తూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గారు విచారింపబడిరి-

పత్తికొండ గ్రామాధికారి శ్రీ రంగప్ప నాయుడు అనే వారు చిత్తూరుజిల్లానుంచి మైసూరుస్టేటుకు ధాన్యం తీసుకొనిపోవు లారీలు, బండ్లు సాంతదారులనుంచి లంచాలు తీసుకుంటున్నాడనీ, దౌర్జన్యం చేస్తున్నాడనీ విచారించాలనీ పలమనేరు గ్రామవాస్తవ్యులు కొందరు డిసెంబరు 17 న ఆకాశరామన్న పిటీషను జిల్లాకలెక్టరుగారికి పంపినారు. ఈలోగా పత్తికొండ తాలూకా కుచెందిన చెన్న బసప్ప పైరంగప్పనాయుడుగారిమీద పిటీషను జనవరి 1 లోగా కలెక్టరు జిల్లా సూపర్నెంటుగారికిన్ని పంపినాడు. ఆపిటీషనులను కలెక్టరు డి. ఎస్. పి. కి పంపుతూ దీనివిషయం ఆచూకీ తీయమని రాసినందున 3-1-44 డి. ఎస్. పి. గారు నన్ను బంగాళాకు రమ్మనికబురుచేశారు. అక్కడ మదనపల్లి డి. యస్. పి. గారు కూడా ఉన్నారు. అందరూ కలిసి తన ఉపాయాలను ఆలోచించి ఆ రోజునే జరిగేట్లు తీర్మానించారు. పలమనేరి పత్తికొండ రోడ్డులోను, చిత్తూరు - కాట్పాడి రోడ్డులోను, చిత్తూరు - పలమనేరి రోడ్డులోను నిఘావేశేట్లు తీర్మానించబడింది. బళ్లు, ధాన్యపు బస్తాలు, లంచం ఇవ్వడానికి గాను ఇనిషియల్స్ వేసిన 5, 10 రూపాయలనోట్లు, సరుకులను తీసుకుపోయే వ్యాపారస్తులుగా కొందరు, ఏది యెలా జరుగుతోందో కనిపెట్టడానికి కొందరు కాన్‌స్టబిల్సు గూఢచారులుగానూ పంపడానికి నిశ్చయింపబడింది. ఆ రాత్రి 10 గంటలకు ఆ మూడు స్థలాలకున్నూ తయారుచేసి పంపినాను. లంచం ఇవ్వడానికి పంపిన నోట్ల నెంబర్ల లిస్టులను తయారుచేసి ఒక కాపీ జిల్లాకలెక్టరుగారికి, పంపి, ఒకటి నేను ఉంచుకొన్నాను. దారిలో ధాన్యంబళ్లను అడ్డె గ్రామాధికారులు తడితరులు వీళ్లకు లంచం ఇవ్వడానికి రూపాయలను పంపినారు- అలా బళ్లు బయలుదేరిన వెనుక రాత్రి 11 గంటలకు ముద్దాయి పాపయ్య నాయుడుగారు తుపాకి మోటారు సైకిల్‌కు కట్టుకొని పోతుండగా చూచాను. అతడు ఎక్కడికి పోతున్నాడో తెలుసుకోడానికి కొందరు పోలీసులను పంపాను. కాట్పాడిరోడ్డు పోతున్నాడని తెలిసింది. ముద్దాయి కాట్పాడిరోడ్డులో 5 వ మైలు దగ్గర పోయే బళ్లను అడ్డగించి, బండిలో ఉన్న ఇరుగమరెడ్డిని బెదిరించి 200 లంచమిమ్మనీ, లేకపోతే ప్రాసిక్యూషను చేస్తానని నిర్బంధించాడు. ఈ సంగతి గూఢచారిగా బండివెంబడి వెళ్లిన కాన్‌స్టబిలు రాత్రి 1-30 లకు నా దగ్గరికి వచ్చి చెప్పాడు. అతని 5, 10 రూపాయల నోట్లు 150 రూపాయలకు ఇచ్చి ఇరుగమరెడ్డికి ఇమ్మని చెప్పాను. 4 గంటలకు ఇద్దరు ఇన్‌స్పెక్టర్లతో నేను నా కారులో కాట్పాడి రోడ్డుకు వెళ్ళాను. అక్కడ జరిగిన సమాచారం అంతా ఇరుగమరెడ్డి నాకు వివరించాడు. ఆ పైన ముద్దాయి చిత్తూరు- పలమనేరిరోడ్డులో పోయి బండిలో ఉన్నవాడికి కొట్టినట్టూ 50 రూపాయలు లంచం తీసుకున్నట్లూ అక్కడ జరిగిన విషయాలను సర్కిలు ఇన్‌స్పెక్టరుగారు తన సాక్ష్యములో చెప్పారు.

పలమనేరుకు వెళ్లి పై రెండు చోట్లా జరిగిన సమాచారాన్ని డి. యస్. పి గారితో చెప్పి తిరిగి చిత్తూరుకి వచ్చి డి. యస్. పి. గారి కే డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేటుగారికీ చెప్పాను. చిత్తూరు కాట్పాడిరోడ్డులో దెబ్బ తిన్నవాడి కంప్లెయింటు తీసుకున్నాను. నాదగ్గర ఉన్న జిల్లా మేజిస్ట్రేటుగారు స్టేట్‌మెంటు పుచ్చుకొన్నారు. ఆ మరునాడు జిల్లాకలెక్టరు, డి. ఎస్. పి. గారు, నేను, మరిద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్లు కలిసి ముద్దాయి యింటికి వెళ్లాము. మంగిటి పరండాలో ముద్దాయితో సహా సకీలు దేవరాజులునాయుడుగారు, నారాయణస్వామి అనువతడున్ను కూర్చుని మాట్లాడుకున్నారు. సెర్చి చెయ్యడానికి ప్రారంభించాము. కలెక్టరుగారు ముద్దాయి దగ్గర నుండు డబ్బునతీసి ఇమ్మని అడిగారు. ముద్దాయి యినపపెట్టె తీసి, నోట్లన్నూ కైకాన్నియిచ్చాడు. డి. ఎస్. పి. గారు ఆ మొత్తాన్ని లిస్టు వేస్తున్నారు- కోటు సెర్చిచేయగా కొన్ని నోట్లు దొరికినవి. ఆ నోట్ల నెంబర్లు మేము బండ్లవాళ్లకు యిచ్చి పంపిన నోట్ల నెంబర్లకు సరిపోయినవి. సెర్చిలిస్టులో జిల్లా మేజిస్ట్రేటు, డి. ఎస్. పి. గార్లు సంతకాలు పెట్టారు. కోటు జేబులో ఉన్న మొత్తం 330 రూపాయలు- అందులో 180 రూపాయల విలువగల నోట్లు కేసుకు సంబంధించినవి కావు.

నిన్న ఉదయము 9 గంటలకు కోర్టు కూడినప్పుడు ముద్దాయి కేసు, శ్రీ దేవరాజులునాయుడుగా రడిగిన అడ్డుప్రశ్నలకు ప్రాసిక్యూషన్ మొదటిసాక్షి యీ విధముగా బదులు చెప్పిరి-

కాట్పాడిరోడ్డులో పోయినబండ్లలో పంపిన ఇరుగమరెడ్డి అను వాని వద్ద నే నెట్టిస్టేటుమెంటును వ్రాతపూలముగా తీసుకొనలేదు. 4-1-44 లో ప్రొద్దున 4 గంటలకు ఓరల్ స్టేటుమెంటును తీసుకున్నాను.

ఇరుగమరెడ్డి నాదగ్గరనిచ్చిన స్టేటుమెంటు పున్ను డి. ఎస్. పి. దగ్గర నిచ్చిన స్టేటుమెంటుకున్ను కొంత వ్యత్యాసమున్నట్లు తెలుసుకున్నాను. పోలీసులాజీలో డి. ఎస్. పి. గారు సదరు రెడ్డినద్ద స్టేటుమెంటును పుచ్చుకున్నారు. ముద్దాయి పలమనేరి రోడ్డులో నాకు ముందుగాపోయిన సమాచారము నాకు తెలుసును. కాట్పాడిరోడ్డులో ముద్దాయి తీసుకొన్న లంచము అతనివద్దయున్నదనిన్ని నాకు తెలుసును. ముద్దాయిని త్రోవలో పట్టుకొనుటకు డి. ఎస్. పి. గారి యుత్తరువు లేనందున నేను ప్రయత్నము చేయలేదు. పలమనేరి రోడ్డులో బండ్లను పంపుటకును, అందలి మనుష్యులను పంపుటకున్ను నేనే యేర్పాట్లు చేసితిని. పై బండ్లలోని బస్తాలయందు నుండింపబడిన బియ్యము చింతపండు వగైరాలను పోలీసు-ఆపరేటివ్ స్టోర్సునుంచి తీసుకొని భర్తీ చేసితిమి. చిత్తూరునుంచి పలమనేరికి బియ్యము, చింతపండు వగైరాలను పంపుటలో నిషేధమున్నదని నాకు తెలియదు- 4-1-44 తేదీ యుదయం మేము 9-15 ఘంటలకు ముద్దాయి ఇంటికి సోదాకై పోలీసుక్లబ్బునుంచి వెళ్లితిమి. మేము పోయిన వెనుక ముద్దాయి మోటారు సైకిల్లో వచ్చినట్లు నేను చూడలేదు. ముద్దాయితో కూడా యతని ఇంటిలో నుండిన ఇద్దరినిన్ని ముందుగా శోధనచేసి బయటపంపమని డి. ఎస్. పి గారు చెప్పినారు. వాళ్లు పోయినమీద కలెక్టరు, డి. ఎస్. పి. సబ్ ఇన్‌స్పెక్టరు నేనున్ను శోధనచేయుటకు ప్రారంభించితిమి- మేము శోధనచేసిన రూములలోపలు ముంగట పరాండాప్రక్క తెరువబడియుండినవి. ఒక రూములప్ప మరేమిన్ని శోధించలేదు. మా కచ్చటనే కేసుకు సంబంధించిన నోట్సు దొరకినందున మరెచ్చటనున్ను శోధనచేయలేదు. బండ్లవార్ల వద్ద పంపిన కరెన్సినోట్లు ముద్దాయి ఇంటిలో నున్నట్లు నేను జిల్లా మాజిస్ట్రేటుగారితో చెప్పలేదు. డి. ఎస్. పి. గారు నోట్సు నెంబర్సు రికార్డు చేయుచుండిరి. జిల్లా మాజిస్ట్రేటుగారు దొరకిన నోట్ల నెంబర్లను వారివద్దనుండిన లిస్టుతో సరిచూచు చుండిరి. ఇనుపపెట్టెలో నుంచి తీసియియ్యబడిన నోట్లు మా కేసుకు సంబంధించలేదు. కోటుస్టాండులో తగిలించబడిన కోటులోపలి పాకెట్టులోని నోట్లు మాత్రము మా కేసుకు సంబంధించినవి. స్టాండులోని నుండ్లలును, కోటు వగైరాలను సబ్ ఇన్‌స్పెక్టరు సోదాచేసి దొరకిన నోట్లను డి. ఎస్. పి. వద్ద నిచ్చెను. డి. ఎస్. పి గారు ఆ నోట్లను సార్టుచేసి చూచినారు. శోధనలో దొరకిన వస్తువుల లిస్టున ముద్దాయి కియ్యలేదు. ఇట్లు మరికొంత జవాబులతో క్రాసు ఎగ్జామినేషన్ ఈదినం 2 ఘంటలకు ముగిసినది.

మరి ఇద్దరిసాక్షుల విచారణ

చిత్తూరు, ఫిబ్రవరి 3:

చిత్తూరు కాట్పాడిరోడ్డులో పంపబడిన రామనుల బండ్లలో వ్యాపారిగా నటించుటకు ఏర్పాటుచేయబడి లంచముల నిచ్చుటకు పంపబడిన 2 వ ప్రాసిక్యూషన్ సాక్షి ఇరుగమరెడ్డి మొదటిబండి లోలుచు పోవుచుండిన 3 వ ప్రాసిక్యూషన్ సాక్షి రాజు ఇందలి కీర్ల ఫీప్ మరియు క్రాస్ ఎగ్జామినేషనులు పూర్తి కాబడినవి.

దీనిలో 2 వ, ప్రాసిక్యూషన్ సాక్షియైన ఇరుగమరెడ్డి కొన్ని యంశములలో పూర్వ మిచ్చిన స్టేటుమెంటుకు వ్యత్యాసముగ ఈదినము సాక్ష్యము నిచ్చిరి.

అదిగాక, ముద్దాయిని గుర్తించుటకు జిల్లా మాజిస్ట్రేటుగారి యాజమాన్యమున కలెక్టరు ఆఫీసులో నిలబెట్టబడియుండిన సుమారు 10 మంది ఆఫీసు ఉద్యోగస్థులలో ఈ ఇరుగమరెడ్డి ఈ ముద్దాయిని గుర్తించుటకు బరులు మరియొక ఆఫీసరును గుర్తించినట్లున్ను చెప్పెను.

కర్నూలులో నీటి యెద్దడి

కర్నూలు, ఫిబ్రవరి 2:—

ఈ పురమందు నీటిగ్రహణము చేయు వాటరు వర్క్సు యంత్రమునందు పెద్దయంత్రం విస్తరు చెడిపోయినందున, చిన్నయంత్రముతో పనిచేయించుచు, దినమునకు నాల్గు గంటలకు మాత్రం నీరు, ప్రజల వాడుకకై ఒసంగుచున్నారు. అందుచే ప్రజలకు నీటి యిబ్బంది చాల యెక్కువగా నుంది.

స్పెషల్ ఆఫీసరును తొలగించాలి

గుంటూరు జిల్లా పంచాయితీబోర్డు అధ్యక్షుల కోర్కె

గుంటూరు, ఫిబ్రవరి 3:—

ప్రజాభిప్రాయమును పాలించక, ప్రజల బాధలను గమనించక, గ్రామపంచాయితీల కేవిధంగానూ సహాయపడక, పంచాయితీబోర్డు అధ్యక్షుల సలహాల పెడచెవిని పెట్టుచూ, గుంటూరు జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారు వ్యవహరించుచున్నందున, వారిని తొలగించి బోర్డును పునరుద్ధరించవలసిందని కోరుతూ మొన్నటిదినం ఇచట సమావేశమైన గుంటూరుజిల్లా పంచాయితీబోర్డుల అధ్యక్షుల సభవారు తీర్మానించారు. బయ్యవరంపంచాయితీబోర్డు ప్రెసిడెంటుగారు యీ అవసరసభకు అధ్యక్షత వహించారు. ఎస్టిమేట్లు మున్నగునవి తయారుచేయుటలో పంచాయితీలకు ఇబ్బందిగా వుంటున్నందున ప్రతి తాలూకాకూ, పంచాయితీలకు సలహాలనిచ్చుటకు ఒక వోవరుసీరును నియమించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఇందుకను ఖర్చును తామే భరించుకుంటామని తెల్పుతూ తీర్మానించారు. డెల్టా గ్రామాదులలో మట్టిరోడ్లు వేయుటకు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటువారు తగిన సహకారం చేయడంలేదనీ, ప్రభుత్వంవారు ఆ డిపార్టుమెంటుకు ఇందువిషయమై వుత్తరువులు జారీచేయవలసిందనీ కోరుతూ మరో తీర్మానం చేసినారు.

జిల్లాలో మహాశివరాత్రి సందర్భమున పలుప్రాంతములలో జరుగు వుత్సవాలకు వచ్చేబండ్లకూ, పశువులకూ పన్ను విధించిన గుంటూరు స్పెషల్ ఆఫీసర్ వారి చర్యను ఖండించారు.

బిడ్డలకు రక్షణ

బిడ్డలకు కడుపులో గుడగుడమనుబాధ, కూలు, పేగులు పట్టుకొనిపోవుటకలిగి బాధచే ఏడ్చునప్పుడు చాలామంది తల్లులకు ఏమియు తోచక ఆందోళనపడుదురు. కానీ ఆందోళన కవసర మేమి? డాక్టర్లు చెప్పునట్లుగా బిడ్డలకు కలిగేసాధారణపు జబ్బు లన్నింటికి వ్యాధిహరమైన ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia వాడుడు. అది బిడ్డ కడుపులో పేరుకొని కలిగించుచున్న బాధపోగొట్టి ఆమ్లము (Acid) సమపరచి కడుపు శుభ్రపరచి సురక్షితముగా బాధ నంతటిని వెంటనే తొలగించును.

ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia బిడ్డయొక్క పేగులను మెల్లగా కదిపి పకాలరేచనములతో కడుపును శుభ్రపరచి సూతిమైన ఆరోగ్యమును ప్రసాదించును.

ఈసారి బిడ్డ బాధచే పోరుపెట్టి యేడ్చినప్పుడు ఒకటి లేక రెండు టీస్పూనుల ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియాను Phillips' Milk of Magnesia యిమ్ము. వెంటనే బాధ అంతాపోయి బిడ్డ యెట్లు హాయిగా ఆడుకొనుచుండునో చూడుము.

అన్ని మందుకొట్టులలోను, కెమిస్టుల వద్దను 4 ఔన్సుల సీసాలలోను 12 ఔన్సుల సీసాలలోను ఫిలిప్సు మిల్కు ఆఫ్ మెగ్నీషియా Phillips' Milk of Magnesia కొరకును. బిడ్డలకును పెద్దవారికిని అనేకవిధములుగా ఉపయోగపడును. ప్రతి సీసాతోటి పూర్తివివరములు పంపబడును. నేడే ఒక సీసాను కొని ఇంటిలో వుంచుకొనుడు.

M. 32-V

నేను ఉబ్బసపు రోగిగా వున్నానా?

నమ్మండి, నేనూ ఒకప్పుడు ఉబ్బసపు రోగినే. మిమ్మల్ని ఉబ్బసం వేధిస్తుంటే నిస్పృహచెందకండి. మీరు సరైన మందు తీసుకొనక పోవచ్చును.

"శ్వాస-హరి" ఉబ్బసానికి డాక్టర్లు ఆమోదించిన బౌషధం—అది అసలు మూలకారణాన్ని నిర్మూలించి దాని చిహ్నాలుకూడా లేకుండా చేయునట్టి సరియైన చికిత్స. మొట్టమొదటి మోతాదు గొంతులో నునుపు పోగొట్టును. సుఖంగా నిద్రపట్టును. అన్నహితవుకలుగును. జీర్ణశక్తి బాగుపడును. క్రమేణ మీరు పునరారోగ్యవంతులగుదురు. మీ ఊపిరితిత్తులకు బలంపట్టి ఉబ్బసం శాశ్వతంగా మటుమాయ మౌతుంది.

3 బా. వెల రు 3/-, 6 బా. రు 5-8/-, 12 బా. రు 10/-లు మంచి కెమిస్టులందరివద్ద దొరకును.

మద్రాసు స్టాకిస్టులు:—(1) అమృతరత్నాకర్ ఫార్మసీ, గోవిందప్పనాయకీవీధి, (2) శ్రీ కృష్ణప్పట్టరయ్య, తంబుచెట్టి వీధి, మద్రాసు. (3) అప్పా అండ్ కో., వైశాఖపట్నం.

మాన్యుఫాక్చరర్లు:-

డాక్టర్ పురోహిత్ ఫార్మసీ, కొల్హాపూరు.



జూపిటర్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ,

లిమిటెడ్.

167, బ్రాడ్వే, మద్రాసు.

విశాఖపట్టణము, కృష్ణా, గుంటూరు, తూర్పు, పడమటి గోదావరి జిల్లాలలో మంచి ధారాళమైన మరతులపైన ఆర్గసైజర్లుగాను, చీఫ్ ఏజంట్లుగాను మా జీవితశాఖకు పనిచేయుటకు, పలుకుబడి అనుభవము కలవారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. వయసు, విద్యార్హతలు, లోగడ అనుభవము తెలియపరచుచు 15—2—44 తేదీలోపుగా దరఖాస్తులు పంపుకొనగోరెదము. ప్రాతినిధ్యములేని తావులలో దీనికితోడు జనరల్ యిన్సూరెన్సుకు గూడ పనిచేయుట లాభదాయకముగా నుండును.

క్రొత్తసంవత్సరపు తగ్గింపులు

అమరికమైన క్రొత్త డిజైను రిస్టువాచీలు: క్రొత్తగా రిగుమతిమైనవి. గట్టి యంత్రనిర్మాణము. అందముగా నుండునవి. ప్రతి గడియారమునకు 6 నెలల లిమిటెడ్ వారంటీ అమర్చబడినది. అన్నియు స్వీడ్ కలవారివి. కాలము సరిగ్గా చూపును. ప్రతి గడియారానికి 5 సంవత్సరాల గ్యారంటీ.



నెం. 150

క్రోమియం కేసు	....	....	రు. 24
మేటురకము	....	....	రు. 26
లేడీయం రకము	....	....	రు. 28



నెం. 151

క్రోమియం కేసు	....	....	రు. 28
మేటురకము	....	....	రు. 34
రోల్డుగోల్డు	....	....	రు. 37

నెం. 152

క్రోమియం కేసు	....	....	రు. 38
రోల్డుగోల్డు	....	....	రు. 46



నెం. 153

క్రోమియం కేసు	....	....	రు. 34
రోల్డుగోల్డు	....	....	రు. 43



నెం. 154

క్రోమియం కేసు	....	....	రు. 34
రోల్డుగోల్డు	....	....	రు. 48

నెం. 155

క్రోమియం కేసు	....	....	రు. 25
మేటురకము	....	....	రు. 30

పోస్టేజ్ ప్యాకింగు అ 10. యే 2 గడియారములకైనా ఉచితము. రు 100/-లు అంతకు పైబడిన ఆర్డరులకు 6¼% కమీషను. రు 100/-లకు పైబడిన ఆర్డర్లకు రు 10/-లు అడ్వాన్సు పంపవలెను. జాబులు యింగ్లీషులో వ్రాయుడు.

JUBILEE WATCH Co. Post Box 12213, Calcutta. (A.)

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.

"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిశెంబరు)

అమరుతంచబడిన మూలధనం	రు 3,50,00,000	తెప్పించిన మూలధనం	రు 1,68,13,200
వసూలైనదిన మూలధనం	రు 3,36,26,400	రిజర్వు, తదితర ధనములు	రు 1,48,32,000

రు 30-6-43 వరకు డిపాజిట్టు మొత్తం రూ. 72,27,68,300

హెడ్డాఫీసు: మహాత్మాగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.

ఇండియాలో అంతటా 180 బ్రాంచీలు, వే ఆఫీసులు గలవు. మానేజింగు డైరెక్టరు మి. కే.ఎ. కాన్రాడ్, జి.ఇ. డైరెక్టర్లు:—సర్ మాలీ. పి. సుజి, కె.బి.యి. (చైర్మన్), హరిదాస్ మూలజీఖీమాసీగారు, అర్ జే.కే. దుబాష్‌గారు, దినకర్ డి. రోహన్‌గారు, బిజోయ్‌నాథ్ కరంజియాగారు, నార్ మొహమ్మద్ ఎం. ఒకోయిగారు, బాబూజీదాదాలాలాగారు. పరంసీ ముల్‌రాజ్ ఖాటూగారు, సర్ అర్ జే.కే.దలాల్, కె.జి., చార్టర్డ్ కౌంటెంటు కే.సుబ్బరామయ్యగారు అన్నివిధములుగా బ్యాంకింగు వ్యాపారము చేయబడును. పరమలుబ్రాంచి రెసిడెంటును.

దక్షిణ ఇండియా బ్రాంచీలు:-ఆదోని, అల్లెప్పి, బెంగుళూరు, కెనకానాడ, కాచిన్, కోయంబత్తూరు, కోక్(ప్రోగాదలం), ఎర్నాకులం, గుంతకల్, కోయిల్ పట్టి, కర్నూలు, కుర్రాడు, మధుర, నంద్యాల, నాగిరెడ్, పాల్లక్కాడు, సేలం, తిరుప్పూరు, త్రిచూరు, తూత్తుకుడి, ఉడుమలపేట, వియనగరం, తిరువన్నవేలి, వెనకపు, యూరోడు, వాణియంబాడి, నాదుకుండి, తిరువిడైమరుదూర్, క్విలన్, పాలూరు, గుంటూరు, రేపాలి, బందిపాలెం, కరూర్. లండన్ ఏజెంట్లు:-బార్క్లేస్ బ్యాంక్ లిమిటెడ్, మెసర్సు మిడ్‌లాండ్ బ్యాంక్ లిమిటెడ్. న్యూయార్కు ఏజెంట్లు:-ది గ్యారంటీ ట్రస్టు కంపెనీ ఆఫ్ న్యూయార్కు.



స్పేషిక్ ఆయిల్ బుబ్బు, రి॥ (Reduced) బాదాల, రొంరాయి 15. నెట్టుకిపో: 21 కేరక్టిరిక, ఎ.టి. మద్రాసు.

ముందు ఆలోచనకు ఒక విషయము

రాబిన్‌సన్స్ పేటెంటు బార్లీ

ప్రపంచ పరిస్థితులు అనుకూలముగా మన్నవుడు చిరివిగా అందుబాటులో యుండును.

ఒక శతాబ్దికి పూర్వము నుండి వాడబడుచున్నది

మూలవ్యాధిని

మొండుకు

రూపుమాపకూడదు?

జాంబక్ అద్భుతముగా ఉపశమింపజేస్తుంది

ప్రాణకంటకమైన ఆ క్రేగుల జబ్బు, మూలవ్యాధినుంచి విముక్తులుకండి. దుర్భరమైనమంట, ఎడతెగని రక్తస్రావాన్ని అశ్రద్ధచేసి నీరసించకండి. అద్భుతమైన యీమూలికా అంజనము చెడిన నరాలపై అద్భుతముగా పనిచేస్తుంది. బాధను, రక్తస్రావాన్ని అరికట్టి మూలవ్యాధిని మటుమాయం చేస్తుంది. కాబట్టి యీమీదట అశ్రద్ధపడకండి. అనుదినం జాంబక్ అంజనాన్ని వాడండి.

ఏజంట్లు:—దాదా అండ్ కో., పార్కుటౌన్, మద్రాసు.

ఎల్లప్పుడు జాంబక్ వాడుడు

ZAM-BUK

ఇందు జంతువుల క్రొవ్వు లేదు

గర్భనాల్ (స్త్రీపుష్టిడు)

గర్భాశయ సంబంధమైన సమస్త వ్యాధులకు అమోఘమైన చికిత్స.

ఒకసారి వాడిచూచిన దానినుణము తెలియగలదు.

కెమిస్టు లందరివద్ద దొరకును.

కాట్రి (సి/బి) నుండి ఒక స్త్రీ వ్రాయుచున్నది:—మీమందు నాకు బాగా పనిచేసినది. కీళ్లులోను, పొత్తికడుపులోను భరింపరాని బాధయుండెడిది. ఇంగ్లీషు మందులు యెన్ని తీసికున్నను ప్రయోజనం లేకపోయెను. నా స్నేహితురాలొకరు మీమందును గురించి చెప్పగా నేను వాడితిని. ఇపుడు బాగా స్వస్థత చేకూరినది. నేను దానిని బాగా మంది నా స్నేహితురాండ్రకు గూడ శిఫారసు చేయుచున్నాను.

(సం.).....

విజయ ఫార్మసీ, — ట్రిచూరు.

సంగీతంలో భక్తి ప్రాధాన్యం

శ్రీ రామమూర్తిగారి ఉపన్యాసం

మదరాసు, ఫిబ్రవరి 4:

యువజన సంఘంవారు యేర్పాటుచేసిన "దక్షిణ ఇండియా గాయకులు" అను శీర్షిక ను ప్రథమోపన్యాసమును శ్రీ కొంతి రామమూర్తిగారు నిన్న సాయంకాలం గోఖలే హాలులో ఉపన్యసించుచుయిట్లు తెలిపిరి.

"త్యాగరాయలు వారిని మనము కలుసుకొని ప్రపంచానికి మీ సందేశమేమిటి అని అడిగుంటే యిట్లనెప్పియుండేవారు. "నేను సంగీతంద్వారా ముక్తిని సంపాదించాను. పరమాత్ముని సన్నిధిని చేరుటకు అనేక మార్గాలున్నవి. కాని యితర మార్గాలకంటె సంగీతం చాలా మనోహరమైనది. త్యాగరాయలవారి కళాప్రావీణ్యంలో ఉన్న మూలతత్వ మిదియే. యీ సంగీతకళకు కావలసిన సాధనములన్నియును, ఏకముఖంగా సమ్మేళనం కావాలి. ఈ ఐక్యత యీ సమ్మేళనము వేరు వేరు స్థాయిలలో ఉండగలదు. యోగి పుంగవులయినవారు, పసిబిడ్డలవలె నిర్మల హృదయులై జీవితానందమును, జీవిత పరమార్థమును ఎక్కువగ అనుభవించగల్గుతారు. మహాభక్తులయినవారే నిజమయిన కళాప్రపూర్ణులు. మహాయోగియైనవానికి కళాప్రయోజనము ఈశ్వరునితో ఐక్యం పొందడమే కాని వేరొకటి గాదు. త్యాగరాయలవారు, శ్రీ రామచంద్రుని ఉపాసనచేసెరు. ఆయనకు నిరంతర భక్తి ధ్యానములవల్ల, యీ ప్రపంచంలో రాముడుతప్ప మరెవ్వరునుఆయనకు కనుపించలేదు. భారతదేశంలో ఆయ కొక్కడే గాదు, భారతజాతి కంతటికిని, భగవద్భక్తి అనేది, నిత్యకృత్య ప్రపంచజీవితానికి మూలకందంగా నుంది. భక్తి అనే టటువంటి యీ తల్లి వేరులోనుంచి, పైకి పెరిగిన జాతీయ జీవిత వృక్షంయొక్క పరిమళ భరితమయిన పుష్పమే యీ కళాప్రపంచం.

ఇటువంటి మహోన్నతమయిన మనజీవిత పరమావధులను ఉత్కృష్టాశయములను విస్మరించి వాటి విలువను గ్రహింపలేక తాత్కాలిక భౌతికానందధూయిష్ఠమయిన యితర సంస్కారములను స్వీకరించుట బుద్ధిహీనుల లక్షణము. రేగుపండ్లకొరకై ముత్తెములను వెలపోయినట్లగును.

ప్రత్యక్షప్రపంచంలోనే ఆదర్శజీవితమును అనుభవ సిద్ధంచేసుకొనుటకై కళలు సాధనభూతము లయియున్నవి. త్యాగరాజులవారి కృతులలో నుండే లలితమయిన ద్రాక్షాపాకంవంటి సంగీత సాహిత్యములే ఆయనలోనున్న ఉత్తమలక్షణం, ఆయన సంగీతంద్వారా భగవత్సాక్షాత్కారమును పొందెను."

మాచిఖండు హైడ్రో ఎలక్ట్రికు స్కీము

ఒరిస్సాప్రధాని అడ్వైజరు రామమూర్తిగారితో చర్చించిరి

మద్రాసు, ఫిబ్రవరి 3:—

ఒరిస్సా ప్రధాని పర్లాకిమిడి మహారాజా గారు యీవారం మదరాసు వచ్చినపుడు మదరాసుప్రభుత్వం అడ్వైజరు శ్రీ కొంతి రామమూర్తిగారితో మాచిఖండు (జయపూరు) హైడ్రో ఎలక్ట్రికుస్కీమునుగురించి చర్చించిరి. స్కీమునందు విద్యుచ్ఛక్తి తయారుచేస్తే, వ్యవసాయానికి పనికి వచ్చు రసాయనపు ఎరువులు ఎక్కువగా తయారుచేయవచ్చును. స్థలం జయపూరు సంస్థానమునందుండుటచేతను, అది ఒరిస్సా రాష్ట్రంలో చేరియున్నందున, స్కీముకి మదరాసు ప్రభుత్వం మద్దుపెట్టవలసియున్నందునను, ఈ వ్యవహారము వీరు ముగ్గురికి సంబంధించినదై యున్నది. ఒరిస్సా, జయపూరులో స్కీము ఫలించినచో విద్యుచ్ఛక్తి చవకగ సంపాదింపకోరుచున్నవి.

మదరాసు రాష్ట్రంలో నున్న పల్లాకిమిడి సంస్థానమునందున్న గ్రామాలలో ఒక గ్రామంనుండి యింకో గ్రామానికి ధాన్యం రవాణా చేయుటకు గల యిబ్బందులను గూర్చియు, దేవాలయముల భోగములకు బియ్యం సప్లయిలకు, రైసు కంట్రోలు అడ్డురావలన కలుగుచున్న యిబ్బందులగూర్చి మహారాజాగారు అడ్వైజరుకి విన్నవించారని తెలియుచున్నది.

మదరాసు రాష్ట్రంలోనున్న తమ ఉప్పు బోటారులనుండి ఉప్పు ఒరిస్సాకు ఎగుమతి చేయుటకాన అనుమతిని మహారాజాగారు సంపాదించి రని తెలియుచున్నది.

కట్టెల రేషనింగు

మదరాసు, ఫిబ్రవరి 4:—

మదరాసులో హోటలు మేనేజరులకు హోటలు మేనేజరులకు గూడ 6,7,8 చేదీలందు, రేషనుకార్డులందు పేర్కొనబడిన పరిమితిలో 3 వంతు ఒకంగబ్బడుననియు, రెండురోజులు ముందుగా ఇండెంటు రేషనింగు ఆఫీసరుకి తెలుపవలెననియు సివిలు సప్లయిసు కమిషనరు ప్రకటించెను.

ఈ వారపు చిత్రాలు

సెంట్రల్ టాకీస్—"నమస్తే"
సాగర్—"రామరాజ్య"
స్టార్—"కాశీనాథ్"
బ్రాడ్వే—"లగన్"
సెలెక్టు—"నై - దునియా"
పారగన్—"ఘర్ సంసార్"

రామరాజ్య

ప్రకాశ్ ప్రొడక్షన్సు వారి రెండవ చిత్రము. రామరాజ్య ప్రదర్శనం మద్రాసు సాగర్ టాకీస్‌లో శ్రీ శ్రీనివాసశాస్త్రిగారి అధ్యక్షతను, ప్రారంభమైంది.

"యీ చిత్రాన్ని, యిది రెండవసారి నేను చూడటం. యింతకుముం దెన్నోసార్లు యీ కథను చదివియున్నాను. యింకా యెన్నిమార్లు చూచినా చదివినా తనివి తీరదు. యెప్పటికప్పుడు కొత్తగానే కనిపిస్తుంది." అని శ్రీనివాసశాస్త్రిగారు చెప్పినారు.

శోభనా సమర్పు ప్రేమ అదబ్ మున్నగు ప్రఖ్యాత నటీనటు లీచిత్రంలో ప్రధాన భూమికలను నిర్వహించారు.

ప్రభాత్—"దివాన్ బహదూర్"
క్రౌన్ సన్—"పూర్ణచంద్ర"
సరస్వతి—"శివకవి"
సినిమా సెంట్రల్—"కన్నగి"
గెయిటీ—"కాలైకాల్ అమ్మయార్"
రాక్సీ—Tarzan Triumphs
న్యూగ్లోబ్—Phantom of the Opera
న్యూఎల్‌ఫిన్‌స్టన్—Spitfire
మినర్వా—Blossoms in the Dust
కానినో—Coney Island
వెస్టుఎండ్—Million Dollar Baby

మదరాసు రేడియో

6-2-1944 ఆదివారం

(వి. యు. యం. 211 మీ.) ఉద. 8-30 పి. సావిత్రిదేవి. 9-0 విరాగిని (తెలుగు) మ. 1-0 పి. సావిత్రిదేవి. 2-10 యస్. నరసింహులు. 2-30 ఏ. వి. ఆర్. వాద్య సంగీతం. 3-0 కార్డులు. సా. 4-20 పిల్లలకై తెలుగులో ప్రసారం. 5-30 శిష్టసర్వశాస్త్రి (ఫిడేలు) 7-15 యస్. నరసింహులు 7-45 శ్రోతల పరిచయం. 8-0 యన్. రాజగోపాలన్. 8-45 శిష్టసర్వశాస్త్రి (ఫిడేలు)

మదరాసు 2. ఉ. 7-40; మ. 2-5; రా. 7-25 తెలుగులో వార్తలు-రా. 10-0 యన్. రాజగోపాలన్.

మదరాసు ధరలు

మదరాసు, ఫిబ్రవరి 4:—

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్టా గిద్దంగులు) క్రాత్తరకం పెషిలోపప్పు రు. స్టాకులేదు డిటో ఆలీసురకం 68-2-0 నుం 71-10-0 వేరుసెనగ నూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ సేల్స్‌టాక్సుతోసహా 170-0-0. పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1 కి 18-14-9; కొబ్బరికాయలు (సిలోను రకం) 1100 కి 130-0-0. 150-0-0; రెండో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0; ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లర్ వర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 205-0-0.

చక్కెర: కాన్పూరు 48-8-9. 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (దోవ రర) రు.49-4-6; నవరసు 1 కి (విల్లరధర) 49-5-6; ఫెడ్లా బంగారు తులం 71-5-0; గోల్డు మూసా॥ 1 కి 70-14-0; సీసమెండి తులము 100 కి (రెడి) 123-10-0; తులంవెండి 1 కి 1-4-0.

స్వదేశీ మిల్లునూలు: జపాను పట్టువలె కనబడు నూలు (5 పౌనుల కట్ట) 64/2 నిప్పాన్ చందరకం రు. స్టాకులేదు మధుర మిల్లు నూలు 20" నెం. (10 పౌనుల కట్ట) బూడిదెరంగు 16-3-0; 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు 12-3-0; 60 నెం. (5 పౌనులు) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం. (5 పౌనులు) 32-4-0.

(పోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20 కంబోడియా (10 పౌ॥ కట్ట) 15-12-0; 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 15-14-0; 40 నెం కామరేసు (10 పౌ॥) 23-12-0; 40 నెం కామన్ (10 పౌను) స్టాకులేదు: 60 నెం పడుపీరు (5 పౌను) 23-0-0: 60 నెం యస్. కొవారి (1 వ రకం) స్టాకులేదు 80 నెం పడుపీరు (5 పౌనుకు) 33-0-0: 80 నెం 32-2-0: 100 నెం. పడుపీరు స్టాకులేదు డిటో బిలర రకాలు స్టాకులేదు 28 నెం (10 పౌ॥) స్టాకులేదు: 30 నెం (10 పౌ) 32 నెం (10 పౌ)

న్యూయార్కు వస్తు మార్కెటు

న్యూయార్కు, ఫిబ్రవరి 3:—

న్యూయార్కు వస్తు: మార్చి 20.40/20.40: మే 20.05/20.05: జూలై 19.62/19.62: అక్టోబరు 19.11/19.11: డిసెంబరు 18.93 18.93: మిడ్లింగ్ హాజరు 21.21: మార్చి (గరిష్ఠధర) 20.48 (ఉదయం 10 గం॥. 39 నిముషాలు) కనిష్ఠధర 20.35 (మధ్యాహ్నం 1 గం. 52 నిముషాలు)

మార్చి వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	20.41
గతదినం ..	20.29
నేటి ముగింపు వెల	20.40
గతదినం ..	20.38

బొంబాయి ఆంధ్ర నాయకులకు సన్మానం

గుంటూరు, ఫిబ్రవరి 3:

నిన్న సాయంకాలం గాంధీపార్కులో గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభవారు బొంబాయి ఆంధ్రమహాసభాధ్యక్షులు భైరవరపు హనుమంతరావుగారికి సన్మాన మొసంగిరి. సభకు నడింపల్లి లక్ష్మీనరసింహారావుగారు అధ్యక్షత వహించారు. పంగంగి కేశవరావు, మల్లెల శ్రీరామమూర్తిగార్లు బెజవాడనుండి వచ్చి సభకు హాజరైరి. హనుమంతరావుగారితో ప్రసిద్ధ చిత్రకారులు చావలి నాగేశ్వరరావుగారునూ వచ్చిరి.

బందరులో అరెస్టులు

బందరు, ఫిబ్రవరి 3:

బందరులోని ఆంధ్రసైన్ టికికు కంపెనీ వారిచే పనిలోనుండి తొలగింపబడిన (1) యరగాని నారాయణస్వామి (2) బెజవాడ పానకాలు (3) సింగంశెట్టి శివరామయ్యగార్లును, లేబరు ఆర్గనైజరు భోగాదుల రామారావుగారును, కంపెనీలోని వర్కర్లను పనినుండి సమ్మెకట్టవలెననియు, లేకున్న అవస్థలపాలగుదురనియు బెదరించుచున్నారని రిపోర్టులను వర్కరులు పంపుటచే, రాబర్టుసన్ పేట పోలీసువారు నిన్న సాయంకాలము సి. ఆర్. పి. సి. 107 సెక్షన్ క్రింద పై నల్గురిని అరెస్టుచేసిరి.

ఇల్లుపోదా చిల్లర పట్టుకొనబడెను

చీరాల, ఫిబ్రవరి 3:—

చీరాల పోలీసువారు దేశరక్షణ చట్టము క్రింద రూనం సుబ్బారాయుడుగారియిల్లు నిన్న సోదాచేసి, రు 15-6-0 లకు చిల్లర పట్టుకొనిరి. జే. ర. 90 సె॥ (c) క్లాజుక్రింద నిందితునిమీద పోలీసువారు చార్జీ పెట్టెదరని తెలియుచున్నది.

వింతధ్వని

మార్కాపురం, ఫిబ్రవరి 2:

ఈ పట్టణ శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి వారి ఆలయ నూతనగోపురమునందు సుమారు ఒక వారమునుండి "ఇస్స్" మను ధ్వని కలిగినది. దీనికి కారణ మారయక చాలమంది భీతావహులైయున్నారు. ధ్వని నిమిషనిమిషమునకు వినపడుచుండును.

నాయకుల రౌండుటేబిలుసభ

మదరాసు, ఫిబ్రవరి 4:—

హిందువులు మహమ్మదీయుల మధ్య తగవులు లేకుండా ఐకమత్యం కుదుర్చుటకు డా॥ పి. వరదరాజులునాయుడుగారి యింట నిన్న సాయంకాలం కొందరు హిందూ మహాసభ పెద్దలు సమావేశమయి, వివిధ పార్టీల నాయకుల సభను మదరాసులో మార్చిలో జరుపుటకు నిశ్చయించి సుమారు 60 మంది నాయకులు ఆహ్వానింపబడుదురు.

ఉద్యోగుల మార్పు

టి. సూర్యనారాయణగారు, విద్యాశాఖ డిప్టీ డైరక్టరు జనవరి 13 నుండి ఒక సెలవుపై సంగబడిరి.

టి. ఎస్. దొరస్వామి మదుర్యారు, సర్వే అసిస్టెంటు డైరెక్టరు 2 నెలలు సెలవొసంగబడిరి. వారిస్థానే పి. అర్థనారీశ్వరయ్యరు గారు నియమింపబడిరి.

కార్మికులసభ

5 వ తేదీ సాయంకాలం 6-30 గం. అమ్మన్ కోవెలవీధి (లొన్నూరు) నందు బరిలో జి. శల్వపతి చెట్టిగారి అధ్యక్షతను సభ జరుగును. కార్మికుల స్థితిగూర్చి ఉపన్యాసములు జరుగును.

రాకపోకలు

రివిన్యూబోర్డు సభ్యుడు యఫ్. డబ్ల్యూ. స్టీవర్టుగారు నిన్నటిరోజున బందరునుండి చెన్నపురికి తిరిగి వచ్చిరి.

మదరాసు విశ్వవిద్యాలయపు వైస్ ఛాన్సలరు డా॥ ఏ. లక్ష్మణస్వామి మొదలియారు నిన్న సాయంత్రం ఢిల్లీనుండి చెన్నపురికి తిరిగి వచ్చిరి.

పంచాయతీలు — బెంగాలు కరువు

చిత్తూరు, ఫిబ్రవరి 1: పంచాయతీబోర్డులు బెంగాలు కరువు నిధికి చందాలు యివ్వరాదని మదరాసు ప్రభుత్వంవారు నిర్ణయించిరి. గ్రామస్తులపనుపాయాలు చూచుటకే డబ్బు చాలని పంచాయతీలు, బెంగాలు కరువు నివారణకు తగినంత పంపజాలరని, ప్రభుత్వం వారభిప్రాయపడుచున్నారు.

బొంబయి ధరలు

బొంబయి, ఫిబ్రవరి 4:—

జనవరి ప్రత్తి	మొన్నసాయంత్రం	నేడు మధ్యాహ్నం
మార్చివాయిదా	474-4	474-0
మే	473-8	473-4
జూలై	477-0	476-8
వెంటి హాజరు	123-4	122-14
,,నెబ్రెమ్మంబబువాడా	120-14	120-6
బంగారు హాజరు	71-1	71 0
,,నెబ్రెమ్మంబబువాడా	70-15	70-14
వజరము	49 2	49-2

పండితశ్రీ నారాయణాచార్యులవారి ఆయుర్వేదౌషధాలయము
ఆర్థరైటిస్ ఆమవాతానికి ప్రత్యేకమైన ఔషధాలు లభించుచున్నవి.
బెజవాడ



సీతమ్మతల్లి, లవ-కుశులు 'రామరాజ్య'లోని ఒకదృశ్యం

పల్లపు భూమి అమ్మకము

గోదావరిడెల్టా, ఏలూరుతాలూకా, పోతునూరు గ్రామములో, మాకున్న య 40 0 లు పల్లపుభూమి, య 1-కి రు. 2,000/-లకు అమ్మనున్నాము. వివరములకు యీ క్రింది ఎడ్రసుకు వ్రాయుడు.

మాగంటి వీరబ్రహ్మం,
సోమవరప్పాడు, ఏలూరు తాలూకా, ఏలూరుపోస్టు, వా॥ గో॥ జిల్లా.

ప్రకటన

1920-వ సం॥ మద్రాసు రిస్ట్రిక్టు మునిసిపాలిటీల అమెండుమెంటు ఆక్టుయొక్క 78 (3) సెక్షన్‌క్రింద ప్రొవెడోప్రకార మివ్వడమయినది.

తాడిపత్రి మునిసిపల్ కౌన్సిలువారు 1944 సం॥ జనవరిసెల 31-వ తారీఖు 460-వ తీర్మానమున సి మునిసిపాలిటీయందు యాస్తులపైన వాటర్ మరియు డ్రయినేజి పన్ను యొక్కరేటు ఆర్థసంవత్సరమునకు 1-4-44 తేదీనుండి యీక్రింద తెలిపిన రీతిగా జాస్తీ చేయునట్లుగా తీర్మానించిన విషయమును అందరికి తెలియగలందులకు నిందుమూలముగా ప్రకటించబడినది. ఇందు కొత్తపేటగలవారు 1944 మార్చిసెల 15-వ తారీఖులోపల కమీషనర్ వారికి అర్జీమూలముగా తెలుపుకున్నయెడల సదరి యాక్షేపణలను మునిసిపల్ కౌన్సిలువారు యోచించెదరని తెలియజేయడమైనది.

ఇండ్లపైన భూములపైన	అర్థ సం॥ ప్రస్తుత పన్ను రేటు నూటికి 1-7/8 లేక రు 1-14-0 1 సంవత్సర బాడుగలపైన	అర్థ సం॥ జాస్తీచేసిన రేటు నూటికి 33 or
ఖాళీజాగాపైన	సం॥ బాడుగ నూటికి 0-5-0 or 5/16 సం॥ క్యాపిటల్ వాల్యుపైన	రు. 3-6-0 సం॥ర బాడుగలపైన సం॥ బాడుగ నూటికి రు. 0-5-3 or 11/32 సం॥ క్యాపిటల్ వాల్యుపై

(సం.) యన్. కన్నుస్వామి,
కమీషనరు.

జాతకఫలములు

జనవరేడి వేళనుగాని జాతకంబాలుకు నకలుగాని జాతకం లేనివారున్ను, పుట్టినలేడి వేళ తెలియనివారున్ను ఉత్తరం వ్రాయువేళగాని మీకు ప్రాప్తిస, రూపము, స్వభావము, శరీరదార్ఢ్యము, ధనసంపాదన, సోదరసోదరీలు, మాతృసౌఖ్యము, విద్య, గృహమానసంపాదన, వాహనయోగము, సంతానము, శత్రుజయము, రోగము, ఋణము, భార్య, భార్యయొక్క ఆయుర్దాయం, భార్యా భర్తలయొక్క ప్రేమానుబంధము, పితృసౌఖ్యము, భాగ్యము, ఉద్యోగం లేక వ్యాపారము, తీవ్రము, లాభాలాభములు, వ్యయం, సగటున జాతకంయొక్క మంచిచెడ్డలు, యోగాయోగములు మొత్తం 23 పంక్తులు వ్రాసి రు 3/- లకు వి. పి. గా పంపబడును. ఇవి నవిగా యున్నయెడల పూర్తిజాతకమునకు ఆర్థరు ఇచ్చిన పై 23 పంక్తులతోనూ దశాంతర్దశాఫలములతోను వ్రాసి రు 5/- లకు పంపబడును. ఒక సం॥ ఫలం సగటున రు 1/-. మానవారీగా సం॥ఫలం రు 1/-3 జాతకంమీద 5 ప్రశ్నలకు రు 1/-. ఇంకా వివరములకు వ్రాయవచ్చును. ప్రతి ఆర్థరునకు సగం సొమ్ము అడ్వాన్సు పంపించవలెను.

ప్రొఫెసర్ వి. కె. శర్మ, శర్మజ్యోతిషాలయం, విశాఖపట్టణం.

తుమించండి—



అంతశ్శుచికి ఆండ్రూస్

మీ శరీరాన్ని ఆరోగ్యంగా నుంచును.

వీర్యవృద్ధి

క్షీణించిన వీర్యశక్తిని పెంపొందించును. నరములకు పటుత్వమును కండపుష్టి నిచ్చును.

మెదడు పనిచేయువారికి ఆత్మమిత్రము.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్‌వే, మద్రాసు.

కొత్తరకాలు! క్రొత్త పోకడ!
నవరసు బంగారు-కావలసినప్పుడు పొమ్ముచేసుకోవచ్చును.

ఉంగరములు



ఇది బంగారు గిల్టుచేసి నవి కాదు. లోపల లోహపు కడ్డిమీద బంగారు రేకు తొడగబడి యుంది. కొద్ది ఖరీదుకు ఎక్కువ గౌరవము.

మా కాతాదారులందరు మా టి.వి. యన్. గోల్డన్ సెంటర్ నగలు కొన్ని సంవత్సరాలయిన తరువాత వన్నె తగ్గుతున్నవి, అన్న లేకుండా చేయవలసిన దని వ్రాసిన లేఖలకు మేము ఈ జీవితకాల గ్యారంటీ రకాలను ప్రచారంలోకి పెట్టవలసినవి.

ఉంగరము 1-కి రూ. 10-0-0.
వి. పి. కార్జి రూ. 0-10-0.

టి. సి. నాగలింగప్ప అండ్ కో., 280, వాల్‌టాక్సరోడ్, పి. టి. మద్రాసు.
ఏజంట్లు:-శ్రీ కె. ఎస్. తిమ్మప్పచెట్టిగారు, గోపూరి చిల్లింగ్సు, బెజవాడ.

బహిష్టు దొందువల్ల నిలిచిపోయిన "రజస్వ్రవత్తిని" ఒక్కదినములో గుణపరిచి, ఋతుస్రావమును యథాప్రకారం చక్కపరచును. ఖరీదు రు 2/8 పోస్టేజి అ.12. "గర్భవిరోధి" "వర్జిని" శాశ్వతమునకు రు 3 తాత్కాలికం రు 1-8 పోస్టేజి అ.12.
Kaviraj R. CHAKRAVORTY, (A. P. M.)
24, Debendra Ghose Road, Calcutta.



అలెంబరీస్ పాస్టిలెస్

ఆదగ్గును నివారించును.

P-2-37

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T., Madras.